ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

121885

సంపుటి 16
సంచిక 76

విజయవాడ, సెప్టెంబరు 16, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

చెవిటివారికి వరప్రసాదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15— చెవిటివాళ్ళు వివిధ శబ్దాలను వ్యత్యాసంతో వినగలిగేట్టు చేయడానికి అమెరికాలోని యూటా యూనివర్శిటీ సైంటిస్టులు ఒక సాధనాన్ని కనుగొన్నారు. చెవికి ఆపరేషన్ చేసి పెక్కు ఎలక్ట్రోడ్స్‌ను ఆమర్చి బయట కంప్యూటర్‌కు అనుసంధించడంతో ప్రయోగం విజయవంతమైంది.

కనిపించుటలేదు

కన్నెగంటి సాంబశివరావు

నీకోసము అందరము బాధపడుచున్నాము. నీ ఇష్టప్రకారము పొలము అమ్మి ఎక్కడఅయినా కొందాము. వెంటనే రాగలవు.

జాడ తెలిసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. ఇట్లు,

కన్నెగంటి కుటుంబరావు,
కన్నెగంటివారిపాలెం, అప్పరం పోస్టు, తెనాలి తాలూకా.

ఉపాధికల్పన కార్యక్రమాన్ని కొనసాగించాలని కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం విజయవంతమైనట్టు బసిరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15— ఐదు లక్షల ఉద్యోగాల కార్యక్రమం ప్రకారం చేపట్టిన పథకాలు జయప్రదంగా అమలు జరిగిన రాష్ట్రాలలోనయినా ఈ పథకాలను ఇకముందు కూడా కొనసాగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

పెక్కు రాష్ట్రాలలో సరిగా అమలు జరగలేదనే కారణాన ఈ పథకాలను ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం విరమించిందన్న సంగతి ఈ సందర్భంలో గమనార్హం.

ఈ పథకాలను కొన్ని రాష్ట్రాలు సరిగా అమలుజరపడంలేదన్న కారణాన వాటిని సక్రమంగా అమలుపరచిన రాష్ట్రాలలో వాటిని విరమించడం న్యాయం కాదని అట్టి రాష్ట్రాలలో వాటిని కొనసాగించడం అవసరమని ఇటీవల తను ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్రమంత్రులు శ్రీ టి.ఎ. పాయ్, ఎ. పి. శర్మలకు నచ్చచెప్పానని శ్రీ బసిరెడ్డి వివరించారు. తన సూచనను పరిశీలించడానికి వారు అంగీకరించారని ఆయన పేర్కొన్నారు.

టకట్‌పల్లిలోని పారిశ్రామికాభివృద్ధి ప్రాంతంలో కొంతమంది విద్యావంతులయిన నిరుద్యోగ యువకులు నెలకొల్పిన పారిశ్రామిక సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ బసిరెడ్డి నేడు ఈ సంగతి వెల్లడించారు.

విద్యుత్ మిల్లులు, పప్పుల మిల్లులు, నూనె మిల్లులకు అవసరం అయ్యే పరికరాలను తయారు చేసే పరిశ్రమను నెలకొల్పేందుకు యువకుల కృషిని మంత్రి ప్రశంసించారు. రాష్ట్రంలో ఇట్టి పరిశ్రమలలో యిదే మొదటిది. స్వయం ఉపాధి కల్పన పథకాలు జయప్రదం అయ్యాయని ఆంధ్రప్రదేశ్‌లో ఋజువైందని, అందుచే తనకు అభిమానమని శ్రీ బసిరెడ్డి పేర్కొన్నారు. విద్యావంతులయిన నిరుద్యోగ యువకుల కోసం ఈ పథకాలను కొనసాగించవలసిన అవసరాన్ని మంత్రి ఉద్ఘాటిస్తూ, విద్యావంతులయిన యువకులలో నిస్పృహ ప్రవేశిస్తే అది ప్రమాదకర స్థితికి దారితీయగలదని హెచ్చరించారు.

పరిశ్రమల నిర్వహణలో అనుమానం కలిగించే పద్ధతులను అనుసరించవద్దని పరిశ్రమలలో ఈనాడు క్షీణించిపోయిన క్రమశిక్షణనుఅలవరుచుకోవలసిందిగాను విద్యావంతులైన పారిశ్రామికులకు ఆయన సలహా యిచ్చారు.

సభకు శ్రీ కె. సత్యనారాయణరాజు అధ్యక్షతవహించగా ఈ కొత్త పరిశ్రమను ఏర్పాటుచేసినవారు విజయం సాధించాలన్న ఆకాంక్షను ప్రకటించారు.

శ్రీనివాస పెరిఫెరేటర్స్, ఫ్యాబ్రికేటర్సు పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ అల్లూరి అచ్యుతరామరాజు మంత్రికి స్వాగతం చెప్పారు. ఆ సంఘం కార్యదర్శి శ్రీ కె. నరసింహరాజు వందన సమర్పణచేశారు.



రాజమండ్రివద్ద గోదావరిపై రోడ్డు—రైలు బ్రిడ్జివద్ద నది ఉధృతాన్ని ఎడమవైపు దృశ్యంలోను, ఈ సీజన్‌లో కడచిన రెండుసార్లు కంటె పరవళ్ళు త్రొక్కుతున్న గోదావరి నదిని (పాత రైలు బ్రిడ్జిపద్ద) కుడివైపు దృశ్యంలోను చూడవచ్చు

ముఖ్యమంత్రులతో నేడే శ్రీ జగ్‌జీవన్‌రామ్ చర్చలు

ధరల నిర్ణాయక సంఘం ఖరీఫ్‌పంట నివేదికపై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15— ఖరీఫ్ పంట కాలంలో ఆహార ధాన్యాల ధరలపై వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం సమర్పించిన నివేదికపై కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ముఖ్యమంత్రులతో రేపటి నుంచి వేర్వేరుగా సమాలోచనలు జరుపుతారు.

ఖరీఫ్ ధరలపై కమిషన్ ప్రభుత్వానికి ఇటీవల నివేదికను సమర్పించింది.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం ముఖ్యమంత్రులతో చర్చలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతాయి. సమష్టి సమావేశం శంకరంపెట ముఖ్యమంత్రులతో వేర్వేరుగా సంప్రతింపులు జరపడంవల్ల రాష్ట్రాల సమస్యలను అర్థంచేసుకొనడం సాధ్యమవుతుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ భావిస్తున్నారు.

రాబోయే పంటల ధరల విషయమై కడచిన సమావేశంలో ఇదే విధానాన్ని అనుసరించారు.

ఉదయం స్థానిక సమావేశం జరిగిన తరువాత శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో సంప్రతింపులకు ముఖ్యమంత్రులు గ్రూప్‌గా సమావేశమైనారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15— ఐదు లక్షల ఉద్యోగాల కార్యక్రమం ప్రకారం చేపట్టిన పథకాలు జయప్రదంగా అమలు జరిగిన రాష్ట్రాలలోనయినా ఈ పథకాలను ఇకముందు కూడా కొనసాగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

పెక్కు రాష్ట్రాలలో సరిగా అమలు జరగలేదనే కారణాన ఈ పథకాలను ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం విరమించిందన్న సంగతి ఈ సందర్భంలో గమనార్హం.

ఈ పథకాలను కొన్ని రాష్ట్రాలు సరిగా అమలుజరపడంలేదన్న కారణాన వాటిని సక్రమంగా అమలుపరచిన రాష్ట్రాలలో వాటిని విరమించడం న్యాయం కాదని అట్టి రాష్ట్రాలలో వాటిని కొనసాగించడం అవసరమని ఇటీవల తను ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్రమంత్రులు శ్రీ టి.ఎ. పాయ్, ఎ. పి. శర్మలకు నచ్చచెప్పానని శ్రీ బసిరెడ్డి వివరించారు. తన సూచనను పరిశీలించడానికి వారు అంగీకరించారని ఆయన పేర్కొన్నారు.

టకట్‌పల్లిలోని పారిశ్రామికాభివృద్ధి ప్రాంతంలో కొంతమంది విద్యావంతులయిన నిరుద్యోగ యువకులు నెలకొల్పిన పారిశ్రామిక సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ బసిరెడ్డి నేడు ఈ సంగతి వెల్లడించారు.

విద్యుత్ మిల్లులు, పప్పుల మిల్లులు, నూనె మిల్లులకు అవసరం అయ్యే పరికరాలను తయారు చేసే పరిశ్రమను నెలకొల్పేందుకు యువకుల కృషిని మంత్రి ప్రశంసించారు. రాష్ట్రంలో ఇట్టి పరిశ్రమలలో యిదే మొదటిది. స్వయం ఉపాధి కల్పన పథకాలు జయప్రదం అయ్యాయని ఆంధ్రప్రదేశ్‌లో ఋజువైందని, అందుచే తనకు అభిమానమని శ్రీ బసిరెడ్డి పేర్కొన్నారు. విద్యావంతులయిన నిరుద్యోగ యువకుల కోసం ఈ పథకాలను కొనసాగించవలసిన అవసరాన్ని మంత్రి ఉద్ఘాటిస్తూ, విద్యావంతులయిన యువకులలో నిస్పృహ ప్రవేశిస్తే అది ప్రమాదకర స్థితికి దారితీయగలదని హెచ్చరించారు.

పరిశ్రమల నిర్వహణలో అనుమానం కలిగించే పద్ధతులను అనుసరించవద్దని పరిశ్రమలలో ఈనాడు క్షీణించిపోయిన క్రమశిక్షణనుఅలవరుచుకోవలసిందిగాను విద్యావంతులైన పారిశ్రామికులకు ఆయన సలహా యిచ్చారు.

సభకు శ్రీ కె. సత్యనారాయణరాజు అధ్యక్షతవహించగా ఈ కొత్త పరిశ్రమను ఏర్పాటుచేసినవారు విజయం సాధించాలన్న ఆకాంక్షను ప్రకటించారు.

శ్రీనివాస పెరిఫెరేటర్స్, ఫ్యాబ్రికేటర్సు పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ అల్లూరి అచ్యుతరామరాజు మంత్రికి స్వాగతం చెప్పారు. ఆ సంఘం కార్యదర్శి శ్రీ కె. నరసింహరాజు వందన సమర్పణచేశారు.

కొత్తగూడెం వద్ద వాగులో ఇద్దరి మృతి

కొత్తగూడెం, సెప్టెంబరు 15 — ఇక్కడకు అడుకిలోమీటర్ల దూరానగల పూటుకూరు గ్రామంవద్ద వాగును దాటే ప్రయత్నంలో కాచేపల్లి గ్రామానికిచెందిన ఇద్దరు వ్యక్తులు మునిగిపోయినట్టు నేడిక్కడకు అందిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఈ దుర్ఘటన గురువారంనాడు జరిగింది.

వారిరువురి శవాలు తరువాత ఒక చెరువులో కన్పించినట్టు అవర్తమానంలో వుంది.

గోదావరి వరద తగ్గుముఖం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 15— గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. 11 వ తేదీన ధవళేశ్వరం ఆనకట్టపై నీటిమట్టం 12-95 అడుగులు వుండగా నేటి ఉదయం 11-00 గంటలకు 7-5 అడుగులు మాత్రమేవుంది. లాంచీ సర్వీసులను నేడు పునరుద్ధరించారు.

ఆంధ్రలో ముగ్గురు సీనియర్ ఐ.పి.ఎస్. ఆఫీసర్ల రిటైర్మెంట్

అసమర్థుల తొలగింపు పథకంలో శ్రీనివాసన్, ఎమ్. ఇ. రెడ్డి, కిషన్‌సింగ్‌లకు ఉద్వాసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15— ఆంధ్రలో పనిచేస్తున్న ముగ్గురు ఐ.పి.ఎస్. సీనియర్ పోలీసు అధికారులను రిటైర్ చేస్తున్నారు.

50-55 సంవత్సరాల మధ్య వయస్సుగల, అనుమానాస్పదమైన నైతిక వర్తనగల ఈ ఆఫీసర్ల కేసులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం చర్యగైకొన్నది.

రిటైర్ అవుతున్న ఆఫీసర్లు వి. శ్రీనివాసన్, ఎమ్.ఇ. రెడ్డి (డెప్యూటిపోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్స్) హెచ్. కిషన్ సింగ్ (పోలీస్ సూపరింటెండెంట్.)

శ్రీ శ్రీనివాసన్ విషయంలో రిటైర్ కావలసిందని, లేకపోతే రిటైర్ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఆయనను ఆదేశిస్తున్నది.

ఎమ్. ఇ. రెడ్డి, కిషన్‌సింగ్‌లను ప్రభుత్వం నిర్బంధంగా రిటైర్ చేసన్నట్టు అధికార పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

శ్రీనివాసన్ పోలీసు సర్వీసులో పనిచేరాడని- మిగిలిన అవధు అధికారుల నైతిక వర్తన సంశయాస్పదంగా వున్నదని ప్రభుత్వం నిర్ణయించింది.

పరిశీలన అనంతరం ఐ పి ఎస్ అధికారులను నిర్బంధంగా రిటైర్ చేసిన లిస్టులలో ఇది రెండవ లిస్టు.

తొలగించిన జిల్లా జడ్జీల తీర్పులు

చట్టబద్ధం చేయాలన్న యోచనకు అడ్వకేట్ల నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15—సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా నియామకాలు రద్దయిన నలుగురు జిల్లా జడ్జీలు పదవులలో వుండగా వివిధ కేసులపై చెప్పిన తీర్పులను చట్టబద్ధం చేయడానికై ప్రత్యేక శాసనం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం యోచనపట్ల వైముఖ్యాన్ని తెలియచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కు చెందిన శ్రీ అప్పుమిల్లి పాండురంగారావు ప్రభృతి 44 మంది అడ్వకేట్లు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

ఇటువంటి ప్రయత్నం దోషభూయిష్టమైనదని, న్యాయశాస్త్ర సిద్ధాంతాల దృష్ట్యా సమర్థనీయంకాదని వారు పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి 10 కోట్లు

మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 15-గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి కేటాయించిన రు. 30 కోట్లలో 10 కోట్లు గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకించడం జరిగిందని, హరిజన, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ తెలియచేశారు.

ఈ మొత్తంలోపాటు ఇతర రోడ్ల కార్యక్రమాలనుంచి పరోక్ష నాలుగుకోట్లు కూడా గిరిజన ప్రాంతాలకు లభిస్తాయి.

తమ, తమ శాఖల కార్యక్రమాలను సమీక్షించి, గిరిజన ప్రాంతాలకు కొన్ని నిధులు కేటాయించవలసిందేలా చూడవలసిందని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కోరడం జరిగిందని, ఇలా ఏర్పరచిన నిధులు తిరిగి పరోక్ష కార్యక్రమానికి మళ్ళించబడకుండా చేయడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమం క్యాబినెట్ కమిటీ పర్యవేక్షణలో, మార్గదర్శకత్వంలో నిర్వహిస్తారు. ముఖ్యమంత్రితోపాటు లక్షిక మంత్రి, హరిజన, గిరిజన సంక్షేమ శాఖ, సాంకేతిక విద్యాశాఖ మంత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఈ కమిటీలో వున్నారు.

192 ఇరిగేషన్ పథకాలు

36,950 ఎకరాలను సాగులోనికి తీసుకొనివచ్చే 192 మైనర్ ఇరిగేషన్ పథకాలను చేపట్టడం జరుగుతున్నది. గిరిజన ప్రాంతాలలో ఇప్పటికే అరు మధ్యతరహా నీటిపారుదల పథకాలను చేపట్టడం జరిగింది.

విద్యుచ్ఛక్తికి అయిదు కోట్లు

గిరిజన ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాకు రాష్ట్ర ప్రణాళికలో ప్రత్యేకంగా అయిదుకోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇంతవరకు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఎనిమిది పథకాలను ఆమోదించింది. ఈ పథకాలవల్ల గిరిజనులకు ప్రయోజనం కలుగుతున్నదా లేనిదీ చూడవలసిందని రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డును కోరడం జరిగింది.

ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫీసు మార్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 15— హైదరాబాద్, మెదక్ జిల్లాలకు చెందిన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని నామ్‌పల్లి ఉమాబాగ్‌నుంచి 8-2-456 జూబ్లీహిల్స్ (బంజారాహిల్స్) రోడ్ నెంబరు-4 అడ్రసులోగల భవనంలోకి ఈనెల 2వ తేదీ నుంచి మార్చారు.

ప్రతి ఉత్పత్తిదారుల తోడ్పాటుకు సహకార సంస్థ ఏర్పాటు సమస్య

పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్టు కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 — ప్రతి ఉత్పత్తిదారులు తాము ఉత్పత్తిచేసిన సరకును న్యాయమైన ధరకు అమ్ముకోవడంలో తోడ్పాటుకు సహకార సంస్థను ఏర్పాటు చేయడానికి గల అవకాశాన్ని పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఈ విషయాన్ని నేడిక్కడ చెప్పారు.

రాష్ట్రంలోని ప్రతి ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుతో చర్చించిన తరువాత శ్రీ రఘురామయ్య హైదరాబాద్‌నుంచి ఇక్కడకు వచ్చారు. చర్చలలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ వి. రంగారెడ్డి కూడా పాల్గొన్నారు.

శ్రీ రఘురామయ్య యు. ఎన్. ఐ. విలేకరులతో మాట్లాడుతూ, గత సంవత్సరం తాము ఉత్పత్తిచేసిన సరకు అమ్ముకోవడంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. ఇప్పటివరకు ఈజిప్టు, మరి ఇతర దేశాలనుంచి దిగుమతిచేసుకుంటున్న పొడుగు పింజ ప్రతి ఉత్పత్తిచేయడానికి రైతులు ఎంతో ప్రయత్నించారని శ్రీ రఘురామయ్య చెప్పారు.

ఉత్పత్తిదారుల విజ్ఞప్తి ననుసరించి ప్రతి వాణిజ్యసంస్థ అనివార్యంగా మార్కెట్లలో ప్రవేశించింది. ఆ సంస్థ ప్రకటించిన రేట్లతో ఉత్పత్తిదారులు సంతృప్తి చెందలేదని, ఆ సంస్థకుకూడా నిధుల కొరత వున్నదని, దాని ఫలితంగా వ్యవసాయదారులు బాగా నష్టపడ్డారని మంత్రి వివరించారు.

ఆంధ్రలో పొడుగు పింజ ప్రతి పండించడానికి ప్రోత్సహించాలంటే, ఈ ప్రతి కొనుగోలుకు గతంలో కోట్లాదిరూపాయల విదేశీ ద్రవ్యం ఖర్చుచేస్తున్నారు—లాభదాయకమైన ధర వుండేటట్టు ఉత్పత్తిదారునికి హామీ ఇవ్వాలన్నది ప్రస్తుత పరిస్థితి అని శ్రీ రఘురామయ్య చెప్పారు. ఇందుకు మూడు మార్గాలను ఆయన సూచించారు. గిట్టుబాటు ధరను ప్రతి వాణిజ్య సంస్థ నిర్ణయించాలి. ఆ ప్రాతిపదికపై మార్కెట్లలో ప్రవేశించాలి. లేదా రాష్ట్ర ప్రభుత్వం మహారాష్ట్రలో వున్నమాదిరిగా గుత్త కొనుగోలు సంస్థను ఏర్పాటుచేయనైనా చేయాలి, లేదా గుజరాత్‌లో మాదిరిగా కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటును ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

లోకరీతి

"హానీలో మన భాషీస్థలాలన్నీ స్వాధీనం చేసుకుంటారేమో?"

"అవి భాషీగా ఎక్కడ వున్నాయి? జనం మరుగు దొడ్లుగా వాడుతూవుంటే"!

గ్రామీణ విద్యుదీకరణకు అయిదవ ప్రణాళికలో వెయ్యి కోట్ల వ్యయం

—ఢిల్లీ గోష్ఠిలో కేంద్ర ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15— దేశంలో గ్రామీణ విద్యుదీకరణకు అయిదవ ప్రణాళికలో వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుచేయనున్నట్టు కేంద్ర ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ వెల్లడించారు.

అయిదవ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగలిగితే 266 వేల గ్రామాలు అంటే మొత్తం దేశంలో 46.8 శాతం విద్యుదీకరణ జరుగుతుందని, 40 లక్షల 20వేల పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి లభించగలదని ప్రొఫెసర్ సిద్ధేశ్వరప్రసాద్ వెల్లడించారు.

డాక్టర్ ఎం. విశ్వేశ్వరయ్య 114 వ జయంతి సందర్భంలో ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ సమావేశంలో ప్రసంగిస్తూ కనీస అవసరాల కార్యక్రమం క్రింద 272.9 కోట్లు కేటాయించామని, అయిదవ ప్రణాళికా ముసాయిదాలో 425.9 కోట్లు కేటాయింపడం జరిగిందని ఆయన వెల్లడించారు. గ్రామీణ విద్యుదీకరణ సంస్థకు 400 కోట్లు కేటాయించినట్టు కూడా ప్రొఫెసర్ సిద్ధేశ్వర ప్రసాద్ తెలియజేశారు.

మైక్రో—హైడల్ కేంద్రాల స్థాపన

విద్యుత్ వసతుల భద్రతకు ప్రస్తుతం వున్న కెనాల్ సిస్టమ్‌పై మైక్రో హైడల్ కేంద్రాలు నెలకొల్పాలని కేంద్ర జల, విద్యుత్ సంఘం సభ్యుడు శ్రీ వై. కె. మూర్తి సూచించారు.

ఇంధనం భద్రతపై జరుగుతున్న గోష్ఠిలో ఆయన ఒక పత్రం సమర్పిస్తూ జలాల వినియోగానికి, 'సీజనల్' విద్యుత్ ఉత్పత్తికి మధ్య సమన్వయం అవసరమని ఆయన సూచించారు.

ఉత్తర భారతంలో డిసెంబర్-మార్చి కాలంలో విద్యుత్ కొరతను తీర్చడానికి హిమాలయాలలో రిజర్వాయర్లు నిర్మించి, నీటిని నిల్వచేసి కొరతకాలంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు.

పంపుల ద్వారా నీటిని నిల్వచేసి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయాలని శ్రీ మూర్తి సూచించారు. ఇందుకు ఉదాహరణగా ఆయన కడన, నాగార్జునసాగర్ జల విద్యుత్ ప్రాజెక్టులను పేర్కొన్నారు.

పంపుల ద్వారా నీటిని నిల్వచేసి జల విద్యుత్ సౌకర్యాలు కల్పించడానికి నాగార్జునసాగర్ వద్ద నూరు కిలోవాట్ల యూనిట్లను రెండిని నెలకొల్పాలని నిర్ణయించారు.

సినాయ్ ఒప్పదం రద్దుకై పాలస్తీనా గెరిల్లాల ఉద్యమం

మాడ్రిడ్‌లోని ఈజిప్టు రాయబార కార్యాలయం, అరబ్ లీగ్ ఆఫీసుల ఆక్రమణ

మాడ్రిడ్, సెప్టెంబరు 15—పాలస్తీనా గెరిల్లాలు నేడు మాడ్రిడ్‌లోని ఈజిప్టు రాయబార కార్యాలయాన్ని, అరబ్ లీగ్ ఆఫీసును ఆక్రమించారు. ఇజ్రాయెల్‌తో సినాయ్ సమస్యపై కుదుర్చుకొన్న ఒప్పందానికి స్వస్తి చెప్పవలసిందని వారు విధించినట్టు కూడా స్పానిష్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఈజిప్టు రాయబారి అబ్దుల్ గఫార్, ఆయన ప్రెస్ కార్యదర్శి, కాన్సల్‌ను రాయబార కార్యాలయంలోనే నిర్బంధించినట్టు తెలుస్తున్నది.

అరబ్‌లీగ్ ఆఫీసులో ఈజిప్టు ప్రతినిధి అబ్దుల్ రహమాన్ అల్‌టు హామి, ఆయన కార్యదర్శి ఇబ్రహీం అవద్‌ను కూడా నిర్బంధించారు.

సిఫ్రా వార్తా సంస్థ సమాచారం ప్రకారం ఒక గెరిల్లా రాయబార కార్యాలయాన్ని స్వాధీనపర్చుకొన్నాడని పేర్కొనగా, అయిదారుగురు ఆక్రమించుకొన్నారని ఇతర వార్తాసంస్థలు ప్రకటించాయి.

దౌత్య కార్యాలయంలోని స్పానిష్ ఉద్యోగులను విడచిపెట్టారు.

ఇజ్రాయెల్‌తో ఒప్పందాన్ని రద్దు చేసుకొనకపోతే ఈ జిప్టు రాయబార కార్యాలయాన్ని పేల్చివేయగలమని గెరిల్లాలు హెచ్చరించారు.

భవనంలో ఈజిప్టు రాయబారి, కాన్సల్ ప్రెస్ అటాచీ ఖైదీలుగా నిర్బంధించినట్టు ఏంబస్సీ నుంచి గెరిల్లాల ప్రతినిధి రాయిటర్ విలేకరికి ఫోనులో చెప్పాడు.

భారత కాలమానం ప్రకారం తెల్లవారితే మంగళవారం ఆనగా 3-30 గంటలలోగా సినాయ్ ఒప్పందంపై జిసీవాలో సంప్రతింపులకు వెళ్ళిన ఈజిప్షియన్ ప్రతినిధివర్గాన్ని ఉపసంహరించి, ఒప్పందాన్ని రద్దు చేయకపోతే భవనాన్ని పేల్చి చేయగలమని ఆ ప్రతినిధి హెచ్చరించారు.

నగరంలోని మురికివాడల వాసులకు నివేశన స్థలాలు

గాంధి జయంతినాటికి పది వేల పట్టాలు లభించగలవని రెవిన్యూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 15— హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలలోని మురికి వాడలలో నివసించే పదివేల మందికి గాంధి జయంతి నాటికి నివేశన స్థలాలకు పట్టాలు లభిస్తాయి. ప్రతిపాదికపై ప్రతిపట్టుదానికి అర్హతగల 40 నుంచి 75 చదరపు గజాల వైశాల్యం వున్న స్థలం లభిస్తుందని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి నేడిక్కడ విలేకరులతో అన్నారు.

జంటనగరాలలో మురికివాడలలో నివసించేవారు, 32 హెక్టార్ల స్థలాన్ని ఆక్రమించుకొనినట్టు తెలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

మురికివాడలలో నివసించేవారి ఆక్రమణలోవున్న ప్రభుత్వ, ప్రవేట్ స్థలాల విస్తీర్ణం తదితర సమాచారాన్ని సేకరించేందుకు 20 మంది సర్వేయర్లతో ప్రత్యేక బృందాన్ని నియమించినట్టు, ఆ బృందం ఈనెల 28వ తేదీ నాటికి పనులను పూర్తిచేస్తుందని అన్నారు.

ఆక్రమించిన భూముల విషయంలో మురికి వాడలలో వున్నవారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని, పెద్ద వారిని ఖాళీచేయించడం జరుగుతుందని శ్రీ నరసారెడ్డి అన్నారు.

ఈ విషయమై సమాచారం సేకరించుతున్నట్టు, సంపన్నులు ఆక్రమణగా భూములను ఆక్రమించుకొనినట్టయితే, వారిని ఖాళీ చేయించడానికి అవసరమైతే ప్రత్యేక న్యాయమూర్తిని నియమించవలసిందిగా హైకోర్టును కోరడం జరుగుతుందని కూడా ఆయన తెలియజేశారు.

బందరు రేవు అభివృద్ధి పనులకు డ్రయినేజిబోర్డునుంచి 15 లక్షల ఋణం

శ్రీ చనమోలు వెంకట్రావు సూచనకు శ్రీ వాసిరెడ్డి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుడివాడ, సెప్టెంబరు 15—కృష్ణా జిల్లా బందరు ఓడరేవు నుంచి సరకుల రవాణా వచ్చే డిసెంబరు నుంచి తిరిగి ప్రారంభంకానున్నది. ఇందుకు అవసరమైన ఏర్పాటు చురుకుగా జరుగుతున్నాయి.

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, రేవులు, మత్స్యపరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఆయా శాఖల అధికారులలో కలిసి నేటి ఉదయం బందరు ఓడ రేవును సందర్శించారు.

ఒకప్పుడు ముమ్మరంగా సరకుల రవాణాకు కేంద్రమైన ఈ రేవును తిరిగి ప్రారంభించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు ఇతర మంత్రులకు వివరించారు.

సముద్రంపాయ నిడివిని నాలుగుమైళ్ళు తగ్గించేందుకు సముద్రంలోకి నేరుగా కాల్వలకు త్రవ్వవలెననే ప్రతిపాదనను శ్రీ వెంకటరావు ఇతర మంత్రులకు వివరించారు.

మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు, చీఫ్ ఇంజనీరు శ్రీ మూర్తి ఈ ప్రతిపాదనను అక్కడే చర్చించి, ఈ విషయమై గట్టి పరిశీలన జరపవలెనని నిర్ణయించారు.

నిధులులేక దాదాపు పని నిలచిపోయి వున్న బందరు రేవు అభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగించేందుకు 15 లక్షల రూపాయలను డ్రయినేజి బోర్డునుంచి ఋణంగా ఇవ్వవలెనని శ్రీ వెంకటరావు చేసిన సూచనను మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు ఆమోదించారు.

ముఖ్యమంత్రితో సంప్రతించి ఈడబ్బు తిరిగి చెల్లింపుకు తగు హామీ లభించినపిదప, ధనాన్ని విడుదలచేయగలమని మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు హామీ ఇచ్చారు.

రాష్ట్ర రేవుల డైరెక్టర్ కెప్టెన్ ఎం. సత్యానందం బందరు రేవు కార్యకలాపాలను వివరిస్తూ, 188 లక్షల రూపాయలతో ఈ రేవు సమగ్రాభివృద్ధికి పథకాన్ని తయారుచేశారని చెప్పారు.

ప్రస్తుతం నిధులు లేక కార్యక్రమం కుంటువడ్డిందని ఆయన మంత్రులకు వివరించారు.

అంతకు ముందు రేవు అధ్వర్యాన నిర్మిస్తున్నపడవలను వారు పరిశీలించారు.

కాసనసభ్యుడు శ్రీ పెదసింగు లక్ష్మణరావు మంత్రులకు విజ్ఞాపన చేస్తూ, ప్రభుత్వం అధ్వర్యాన పడవల నిర్మాణంలో జాప్యం జరుగుతున్నందుకు తమ అందోళనను వ్యక్తంచేశారు.

రాష్ట్ర మంత్రులచే బందరు రేవు సందర్శన

బందరు నుంచి "ఆంధ్రజ్యోతి" విలేకరి ఇలా తెలియజేస్తున్నాడు:

బందరు రేవు అభివృద్ధి పథకంలో ఒక భాగమైన '

1975 సెప్టెంబర్ 16 మంగళవారం	1975 సెప్టెంబర్ 17 బుధవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద శు॥ ఏకాదశి: మ॥ 9-36 ఉ.షాఢ: ఉ॥ 8-21 వర్జ్యం: మ॥ 12-36 నుంచి 2-18 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద శు॥ ద్వాదశి: మ॥ 10-34 శ్రవణం మ॥ 9-55 వర్జ్యం: మ॥ 2-14 నుంచి 3-57 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఆహార పదార్థాలలో కల్తీ

"విషం కలిసిన ఆహారం భుజించడంవల్ల పలువురి మృతి, లేదా అస్వస్థత"— ఇది చాలా తరుచుగా పత్రికలలో కనబడే వార్త. బహుశా ఇంత తరుచుగా ఇట్టివార్తలు వింటూ వుండడంవల్లనే కావచ్చు, ఇది సహజమే నన్న వైరాగ్యభావం, ఇది అనివార్యమన్న నిస్పృహ ఇటు ప్రజలలోను, అటు అధికారులలోను ఏర్పడినట్టు తోస్తుంది.

నిజానికి ఇట్టివి సహజ సంఘటనలు కావు. అనివార్య సంఘటనలు అంతకంటె కావు. ప్రభుత్వం తలచుకుంటే, ప్రజలు సహకరిస్తే ఇట్టి ఘోర నేరాలను, దారుణ సంఘటనలను నివారించడం కష్టం కాదు.

మనం భుజించే ఆహారపదార్థాలలో, త్రాగే పానీయాలలో, లేదా పుచ్చుకునే ఔషధాలలో ఎంతెంత కల్తీ జరుగుతున్నదో, ఏయే విషపదార్థాలు కల్తీ అవుతున్నవో మనకే తెలియదు. తెలిసే అవకాశం లేదు; తెలిసినా, వాటిని వినియోగించక మార్గాంతరం లేని సందర్భాలుకూడా వున్నాయి.

ఎప్పుడో ఏ వినియోగదారుల మండలి వంటి సంస్థలో నమూనాలు సేకరించి లెక్కలను ప్రచురించినప్పుడు ప్రజలు, అధికారులు కూడా విభ్రాంతులవుతారు. కాని, అంతకంటె ఎవరు చేస్తున్నదీ ఏమీ కనబడదు.

కాన్పూర్‌లోని విషపదార్థాల పరిశోధన సంస్థ ఇటీవల ఒక విషయం వెల్లడించింది. కడచిన పదమూడేళ్లుగా మనం ఉపయోగిస్తున్న ఆహార, పానీయాలలో నాల్గవవంతు కల్తీ సరుకట. లేదా వుండవలసిన ప్రమాణం కంటె తక్కువగా వున్న సరుకట. పాలు, పాలతో చేసిన పదార్థాలు, ఆహారధాన్యాలు, పప్పులు, వంటనూనెలు, ఫలాలతో చేసిన పదార్థాలు, టీ, సుగంధ ద్రవ్యాలు, పానీయాలు మరెన్నిటినో నాలుగు లక్షలకు పైగా మచ్చుకు తీసుకుని పరీక్షించి ఆ సంస్థ ఈ నిర్ధారణకు వచ్చింది. ఈ వార్త విన్నప్పుడు మన దేహంలో ఎంతెంత విషపదార్థం చేరుతున్నదోనని, మనకు వస్తున్న వ్యాధులలో ఎన్నెన్ని ఈ కారణంవల్ల వస్తున్నవోనని భయం కలగడం సహజం.

ఇదే కాన్పూర్ సంస్థ మొన్న మరొక నివేదికను ప్రకటించింది. అనేకమైన ఆహార పదార్థాలలో కంటికి నదరుగా కనబడడం కోసం నిషిద్ధమైన రంగులను కలపడం ఎక్కువగా జరుగుతున్నదట. ఉదాహరణకు కందిపప్పులో "మెటానిల్ యల్లో" అనే విష రసాయన పదార్థం కలుపుతున్నారు. మొత్తం ఎనిమిదిరకాల రంగులపై ఈ విధమైన నిషేధం వుండగా, అవి అనుమతించిన రంగులకంటె చౌక అయినందున వాటిని ఆహారపదార్థాలలో విచ్చలవిడిగా కలపడం జరుగుతున్నదట. ఆ సంస్థ సేకరించిన నమూనాలలో నూటికి 70పంతులలో ఈ విధమైన కల్తీ జరిగినదట.

ఈ బెడదకు నివారణోపాయం లేదా? కల్తీని నూటికి నూరుపాళ్ళు అరికట్టడం సాధ్యం కాకపోవచ్చు. కాని, ఈ దుర్వ్యాపారం ఇంత పెద్ద ఎత్తున, ఇంత బాహాటంగా జరుగుతున్నప్పుడు దాన్ని గణనీయంగా, సమాజానికి పెద్దగా చెరుపుచేయని విధంగా అరికట్టడం సాధ్యం కాదనడానికి వీలు లేదు. కల్తీనేరాలు రుజువైనప్పుడు శిక్షను మరింత కఠినం చేయడం జరగాలి. కేవలం చిల్లర వర్తకులను బాధించాలని మా తాత్పర్యం కాదు. కల్తీ అసలు ఎక్కడ జరుగుతున్నదో కనుగొని అక్కడే కఠిన చర్యలు గైకొనాలి, ఆహారపదార్థాలను పరీక్ష చేయడానికి ఇప్పుడున్న యంత్రాంగం చాలదని ఫిర్యాదులున్నాయి. ఈ యంత్రాంగాన్ని విస్తరించాలి. మరింత సమర్థంగా కల్తీనేరాలను కనుగొని నివారణ చర్యలు గైకొనాలి. ఇందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలుకూడా జాగరూకులై వ్యవహరించడం అవసరం.

వైశ్యులు చైతన్యంతో కృషిచేయవలసిన ఆవశ్యకత

విజయవాడలో జరిగిన రాష్ట్ర సమాఖ్య మహాసభలో ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 15— ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య ద్వితీయ వార్షికోత్సవాన్ని నిన్న సాయంత్రం ఇక్కడి శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో కాసనమండలి సభ్యులు శ్రీ కొణిజేటి రోశయ్య ప్రారంభిస్తూ, వైశ్యులు చైతన్యంతో, కార్యదీక్షతో పనిచేయడానికి తగిన ఉత్సాహాన్ని కలిగించడానికి కృషిచేయాలని వైశ్య యువకులకు విజ్ఞప్తిచేశారు.

ఆర్యవైశ్య మహాసభలో కనీసం పదివేలమంది కార్యకర్తలనైనా చేర్పించడానికికృషిజరగాలని ఆయన సూచించారు.

రాష్ట్రం అంతటినుంచి దాదాపు 800 వరకు ప్రతినిధులు హాజరైన ఈ సమావేశానికి శ్రీ జూటూరు వేమయ్య అధ్యక్షత వహించారు. తమిళనాడుకు చెందిన శ్రీమతి మనోరంజి తమ్మాళ్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

శ్రీయుతులు కొప్పరపు సుబ్బారావు (ఎం. ఎల్. ఎ), నందారం వెంకటయ్య (ఎం. ఎల్. ఎ.), శ్రీ వి. సదాసంతీశ్వరయ్య, కొత్తూరు వెంకటేశ్వర్లు, వచ్చిపులోను వెంకట సుబ్బారావు, అప్పన రాజగోపాలరావు, ఎం. వి. ఎల్. బ్రహ్మానందం ప్రభృతులు ప్రసంగించారు.

అహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ కూరపాటి కృష్ణమూర్తి లౌలత స్వాగతం చెప్పారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వి. లక్ష్మీకాంతశ్రేష్ఠి నివేదిక సమర్పించారు.

ఉత్తమ వైశ్యపతాక గేయ రచయిత శ్రీ గుర్రం సుబ్బారావును, మరికొందరు ప్రముఖులను నూతన వస్త్రాలతో సత్కరించారు.

అహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిజేటి కన్నయ్య వందన సమర్పణ చేశారు.

దాళ్వా పంటకు గైకొనదగు జాగ్రత్తలు

సార్వా పంట కోసిన తరువాత భూమిని అట్టకట్టరాదు. నీరు పెట్టి కొయ్యగాలు కదిలిపోయి చివకడానికి నాగలితో దగ్గరగా దుక్కిచేసి బాగా దమ్ము చేయాలి. వచ్చిరొట్ట పైరుగాని, వచ్చిరొట్టగాని వేసిన కనీసం నాటడానికి మూడు వారాలు ముందుగా భూమిలో కలియదున్ని దమ్ము చేయాలి. వచ్చిరొట్ట బాగా క్రుళ్ళి భూమిలో కలిసిన తరువాతనే నాట్లు వేయాలి. సార్వా పంటకోసి అదావేసిన తక్షణంనుంచి దాళ్వా నాటడానికి దమ్ము ప్రారంభం చేయాలి. సరిగా ప్రుళ్ళని సార్వాపంట దుబ్బులు, కలుపు మొదలగునవి తీసిపారవేయాలి.

1. దమ్ముచేయడానికి ముందుగా పరిగడ్డిని త్రొక్కరాదు. ఇలాపరిగడ్డిని త్రొక్కడంవల్లజింకధాతులోపం ఏర్పడుతుంది. భూమిలో వున్న సత్రజనిని కూడా గడ్డిని క్రుళ్ళబెట్టే బాక్టీరియా వినియోగించుకుంటుంది. భూసారం తగ్గుతుంది. దమ్ముచేసిన తరువాత మడిలో ఎత్తువల్లాలు లేకుండా సమతలంగా చేయాలి. నీరు పెట్టడానికి ఇది చాలా ముఖ్యం.

2. నాటేముందు సత్రజని ఎరువును వేయనవసరంలేదు. నారు నాటిన 15 రోజుల తరువాతనే మెక్కలు భూమినుంచి సత్రజనిని తీసుకొనగలవు. ఇందుకు భూమిలోవున్న "నేటివ" సత్రజని సరిపడుతుంది. బాగా ఇసుక నేలలు, ఎర్రగరప నేలలకు, చల్కా భూములకు దమ్ములో కొంత సత్రజని ఎరువును వేయాలి.

3. వేయవలసిన భాస్వరం, పొటాష్ ఎరువులను దమ్ములోనే కలియదున్నాలి. దమ్ములో భాస్వరం ఎరువు వేయనిలో నాటిన 21–25 దినాలలో వేయవచ్చు. చలికాలంలో నాట్లు వేయడంవలన భూమిలో వున్న భాస్వరం స్వరితగతిని మొక్కలకు అందుబాటుకు రాదు. అందుచేత భాస్వరం ఎరువును ముందుగా నాటు దాళ్వా పైరుకు ఎక్కువ మోతాదులో వేయాలి. ఎకరానికి 23 కేజీలు (50 పౌనులు) భాస్వరికామ్లం నిచ్చే ఎరువును వేయాలి. అనగా 142 కేజీల సూపర్ ఫాస్ఫేట్‌గాని. 115 కేజీల 20:20 లేక 87 కేజీల 26:28 లేక 14:28:14 కాంప్లెక్స్ ఎరువును వేయాలి. కాంప్లెక్స్ ఎరువులు వేసేటప్పుడు నాటిన 15 దినాల తరువాత వేయడం మంచిది. మొక్కలు నిలద్రొక్కుకున్న తరువాత భాస్వరంలో కలసివున్న సత్రజని ఎరువునుకూడా మొక్కలు బాగా వినియోగించుకొంటాయి. జింకు ధాతులోపం కనిపించిన భూములకు ఎకరాకు 20 కేజీల జింకు సల్ఫేటు వేయాలి. జింకు సల్ఫేటు, భాస్వరం ఎరువులో కలిపి వేయరాదు, భాస్వరం ఎరువులు వేయడానికి 2–3 రోజులు ముందుగాని, భాస్వరం ఎరువులు వేసిన 2–3 రోజులు తరువాతగాని, జింకు సల్ఫేటును వేసి భూమిలో కలియదున్నాలి.

4. తేలిక భూములకు అనగా ఎర్ర నేలలు, ఇసుక గరువులు, చల్కా భూములకు ఎకరాకు 10 నుంచి 12½ కేజీల సత్రజని మించకుండా దమ్ములో వేయాలి. మిగతా సత్రజనిని మూడు

పాడి పంటలు

మోతాదులలో వేయాలి. అనగా నాటిన 15 రోజులకు, 30 రోజులకు, తక్కువ కాలపు పంట రకాలకు నాటిన 45 రోజులకు, మధ్యకాలపు పంట రకాలకు నాటిన 50 రోజులకు సత్రజని ఎరువును సమాన పరిమితిలో వేయాలి.

సారవంతమైన నల్లనేలలు, ఒండ్రు భూములకు వేయవలసిన సత్రజని ఎరువును, 130–135 రోజులు కాలపరిమితిగల రకాలకు నారునాటిన 35 రోజులలో వేయాలి. 110–120 రోజులు కాలపరిమితిగల రకాలకు నాటిన 20–25 రోజులలో వేయాలి. ఒకమాదిరి సారవంతమైన నేలలో సగం సత్రజని ఎరువును నాటిన 30 రోజులలోను మిగతా సగం సత్రజని ఎరువును పైరు నాటిన 50 రోజులలోను వేయాలి.

సత్రజని ఎరువుమోతాదు దిగుబడినిచ్చే శక్తి రకాన్ని బట్టి భూసారాన్ని అనుసరించి పైరు పండించే కాలంమీద ఆధారపడి వుంటుంది. దాళ్వా పైరుకు సార్వా పైరుకన్న ఎక్కువ సత్రజని అవసరం దాళ్వా పైరుకు ఎకరానికి 45 కేజీలు (100 పౌనులు) సత్రజనిని మించివేయకక్కరలేదు. అనగా ఎకరానికి 225 కేజీల అమ్మోనియంసల్ఫేటుగాని, 100 కేజీల యూరియాగాని, 180 కేజీల కాల్సియమ్ అమ్మోనియం నైట్రేట్‌గాని, అమ్మోనియం సల్ఫేట్ నైట్రేట్‌గాని సరిపోతుంది. కాంప్లెక్సు ఎరువులు దమ్ములోగాని, నాటిన 15–25 దినాలలోగాని వేస్తే, ఆ పరిమితికి సత్రజనిని తగ్గించి, మిగతా సత్రజనిని నూటి ఎరువుల రూపంలో వాడాలి. ఎరువులు వేసేటప్పుడు నీరుతీసి చేను బురదగా వున్నదశలో ఎరువులు వేయాలి. ఎరువులు వేసిన 24–36 గంటలతరువాత నీరు పెట్టాలి, తడుపరి చేను అరకట్టరాదు. ఎల్లప్పుడు రెండు అంగుళాల లోతు నీరు మడిలో వుండాలి.

5. ఏ పరిమాణంలో ఎరువులు వాడినప్పటికీ పైరు సమానంగా ఎదుగుతూ బాగా దుబ్బుకట్టాలి. నాట్లు వేసేటప్పుడు దగ్గరగా నాటాలి. మొక్కకు మొక్కకు 10×15 సెంటీ మీటర్లు (4×6 అంగుళాలు) దూరం వుండేటట్లునాటాలి. తుదుకుకు ఒకటి, రెండు మొక్కలు చొప్పున పైపైన నాటాలి. ఇది చాలా ముఖ్యం.

ఎకరం నేల నాటడానికి 80–100 పోగుల నారు పడుతుంది. పైరు నాటిన తరువాత మొదటి 30 రోజులలోనే ఏలోపమైనా కనబడితే సరిదిద్దుకోవాలి. ఇది చాలా ముఖ్యంగా అచరించవలసిన పద్ధతి, చేలో పరక పరకలుగా పైరు ఎదగక పడ్డబడినా, పిలక తొడగపోయినా అట్టిచోట్ల సత్రజని ఎరువునువేసి సరిదిద్దాలి.

నాటిన వారం పదిరోజులలో మొక్కలు చనిపోయి ఖాళీలు ఏర్పడితే, ఖాళీలను తప్పక నింపితీరాలి. ఇందుకు అదనంగా నారు పుంచుకోవాలి. పైరునాటిన 30 రోజులకు, చదరపు మీటరుకు 250 నుంచి 300 వరకు పిలకలు వుండాలి. రెండు మూసాల నాటికి 500 నుంచి 600 పిలకలు వుండాలి. కావున, నాటే సమయంలో శ్రద్ధ తీసుకొని చదరపు మీటరుకు 60 తుదుకులు ఏటేటట్లు నాటుకు పైపైన నాటితీరాలి.

6. చలికాలంలో నారు నాటుతున్నాము. అందుచేత పైరు ఎదుగుదల బాల్యదశలో తక్కువగా వుంటుంది. కావున చేలో నీరు నిలకట్టకుండా దగ్గరదగ్గరగా కొత్తనీటిని పెడుతుండాలి, భూమిని అరకట్టరాదు.

7. పైరు నాటిన తరువాత అప్పుడప్పుడు మోవువచ్చు చీడ రావచ్చు. దీనిని అరికట్టడానికి నారునాటిన 15 దినాలకు 30 దినాలకు, ఎకరానికి 10 కిలోగ్రాములు "డయాజినాన్" గుళికలు లేక, ఎనిమిది కిలోగ్రాములు నిట్రోల్లేన్ గుళికలువేసి పైరును కాపాడవచ్చు. సస్యరక్షణ మందులు కూడా స్ప్రేయింగు చేయవచ్చు. పైరుపై వచ్చే చీడలు, తెగుళ్ళను నివారించడానికి పైరును ప్రతిదినం జాగ్రతగా పరిశీలించాలి. పుదుగునాని, తెగులుగాని ఉధృతాన్ని బట్టి వెంటనే సస్యరక్షణ చర్య తీసుకోవాలి, అవసరమైతేనే మందును కొట్టాలి.

ఒకే మందును ఎక్కువ పర్యాయాలు వాడరాదు. సస్యరక్షణ మందులను మాడనూ వాడాలి. దగ్గరగా వున్న వ్యవసాయ విస్తరణాధికారి సలహా సంప్రతింపులతో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. దమ్ములో నూటి ఎరువు రూపంలో సత్రజని ఎరువును వాడనక్కరలేదు. చేలో నీరు నిలకట్టి ఎరువు వేయరాదని పైరు నాటిన 50 దినముల తర్వాత ఎరువులు వేయడం వలన ప్రయోజనంలేదు. సార్వాపరిపంటకు వివరంగా సూచించిన యాజమాన్య పద్ధతులు దాళ్వా పంటకు అచరించాలి. పైన సూచించిన కొలది మార్పులను అచరించాలి.

వచ్చే దాళ్వా పంటకు అధిక దిగుబడినిచ్చే రకాలను నవంబర్ మొదటి పక్షంలో నాటుపోసి, డిసెంబరు మొదటి పక్షంలో నాట్లు పూర్తిచేసి ఎక్కువ దిగుబడిని పొందవచ్చు.

ఇండియా, హంగరీల మధ్య రెండు సహకార ఒప్పందాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 — బుడాపెస్టులో హంగరీ ప్రభుత్వంలో జరిగిన రెండు ఒప్పందాలపై సంతకాలు చేసిన అనంతరం కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడకు తిరిగి వచ్చారు. వ్యవసాయం, నీటి నిర్వహణలపై ఇండియా — హంగరీల మధ్య సహకారం పెంపొందింపచేయడానికి ఈ ఒప్పందాలు ఉద్దేశింపబడ్డాయి, ఇండియాపట్ల హంగరీలో మంచి సుహృద్భావం వున్న విషయాన్ని తన పర్యటనలో గమనించినట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

హంగరీ వ్యవసాయశాఖ మంత్రి డాక్టరు దోయిల్ రోమనిలో, హంగరీలోని నేషనల్ వాటర్ అథారిటీ ఛైర్మన్ డాక్టరు ఇమ్రీ డీజియోలతో శ్రీ జగ్‌జీవన్‌రామ్ చర్చలు జరిపిన అనంతరం ఈ ఒప్పందాలను ఖరారు చేయడం జరిగింది.

మెక్కల పెంపకం, పండ్లు, కూరగాయల పెంపకం, ఉద్యానవనాలు, పశుసంవర్ధక కార్యక్రమాలు, మత్స్య పరిశ్రమ, భూగర్భ జల సంపద మేజర్ ఇరిగేషన్, వరదల అదుపు మొదలైన రంగాలలో రెండు దేశాలమధ్య సహకారాన్ని ఈ ఒప్పందాలు లక్షిస్తున్నట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ విలేకరులతో చెప్పారు.

అయితే ఈ ఒప్పందం వివరాలను ఉభయదేశాలకు చెందిన నిపుణులు తరువాత రూపొందిస్తారు.

న్యూయార్క్‌లో తెలుగు సాంస్కృతిక సంఘం

న్యూయార్క్, సెప్టెంబర్ 15—అయిదేండ్ల క్రితం అమెరికాతో సెంకొల్పిన న్యూయార్క్ తెలుగుసారస్వత,సాంస్కృతిక సంఘం ఏటా అన్నివిధాలా అభివృద్ధి చెందుతూ ఇప్పటికి రెండువందల మంది సభ్యులతో సేవచేస్తున్నది.

ఇటీవల జరిగిన వనభోజనంలో "పద్మశ్రీ" జి.ఎన్. నరసింహారావు, శ్రీ పాటిబండ్ల చంద్రశేఖరరావు,శ్రీ జి.వి. సుబ్బారావు ప్రభృత తెలుగు ప్రముఖులు అమెరికా పర్యటిస్తున్న విజయవాడ పుర ప్రముఖులు శ్రీ కొత్రగడ్డ మధుసూదనరావు సాక్షాత్కరించారు.

నూతన కార్యవర్గానికి డాక్టరు కాకర్ల సుబ్బారావును అధ్యక్షులుగా, శ్రీ వావిలాల కృష్ణశాస్త్రిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గంవారు న్యూయార్క్ ప్రాంతాలలోవున్న తెలుగు పిల్లలకు ప్రతి ఆదివారం తెలుగు నేర్పడానికి న్యూయార్క్‌ను సందర్శించే ప్రముఖ తెలుగువారిని సన్మానింపడానికి నిర్ణయించారు.

కృష్ణాజిల్లా హిందూ ధర్మకర్తల సంఘం కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, సెప్టెంబరు 15—ఇటీవల ఇక్కడ కృష్ణాజిల్లా హిందూమత దేవాదాయ—ధర్మాదాయాల ధర్మకర్తల సంఘానికి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ అధ్యక్షులు, శ్రీకూచిబొట్ల తాండవకృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి.

శ్రీ ఎస్. ఎస్. ధావన్ మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15— ఢిల్లీ ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, 1951లో ఢిల్లీలో ఏర్పాటుచేసిన ప్రథమ ఆసియా ఆటలపోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ధావన్ గత రాత్రి ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

కుంభవృష్టికి ఉత్తర గుజరాత్‌లో 5 గురి మృతి, 400 ఇళ్ల పతనం

అహమ్మదాబాద్, సెప్టెంబరు 15 — నర్మదా నదిలో నహా అన్ని నదుల నీటి మట్టం త్వరగా తగ్గుతున్న ఫలితంగా దక్షిణ గుజరాత్‌లోని బ్రోచ్ జిల్లాలోని అంక్లేశ్వర్, నాన్‌దోడ్, యుడిడియా తాలూకాలకు వరద ప్రమాదం తగ్గింది. పార జీవితం మామూలు స్థాయికి వస్తున్నది.

కాని ఉత్తర గుజరాత్ మెహసానా జిల్లాలో మూడు రోజులు పంభవృష్టి కురిసిన ఫలితంగా అయిదుగురు వ్యక్తులు మరణించారు. 400 పైగా ఇళ్ళు కూలిపోయాయి. వందలాది జనం వానసీటిలో చిక్కుకుపోయారు.

ఆదివారం రహదార్లకు, రాష్ట్రంలోని రోడ్లకు గండ్లు పడిన కారణంగా ముఖ్యమయిన పట్టణాలన్నింటితో అహమ్మదాబాద్‌కు వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. అహమ్మదాబాద్—ఢిల్లీ మధ్య రైళ్ళ రాకపోకలు శనివారం 20 వ తేదీ వరకు తాత్కాలికంగా రద్దుచేశారు.

మెహసానా జిల్లాలోని గ్రామాలలో వానసీటిలో చిక్కుకుపోయిన వారిని నౌకదళం, పోలీసులు సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్నారు.

మామూలుగా ఎండిపోయి వుండే సబర్మతి నది నిండా నీరున్నది. అహమదాబాద్‌లో చాలా చెరువులు పొంగి నీరు బయటికి ప్రవహిస్తున్నది.

విమానంలో గుజరాత్ ముఖ్యమంత్రి పర్యటన

మెహసానా జిల్లాలో వర్షాలవల్ల నష్టపడిన ప్రాంతాలను విమానంలో సుంచి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబుభాయి పటేల్ నిన్న పరిశీలించారు.

కైరా జిల్లాలో గండ్లుపడిన ఆతీయ రహదారికి వానసీటివల్ల పడిన గండ్లను దెబ్బతిన్న వంతెనలను కూడా ముఖ్యమంత్రి విమానంలో సుంచి చూశారు.

బీహారులో వరదవల్ల 500 కోట్ల నష్టం

పాట్నా, సెప్టెంబరు 15— బీహారులో వరద పరిస్థితిని పౌర సంఘం నిన్న సమీక్షించింది. ఇటీవల సంభవించిన వరదలవల్లప్రయివేట్ ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు సుమారు 500 కోట్ల రూపాయల నష్టంసంభవించిందని సమావేశంలోముఖ్యమంత్రి డాక్టరు జగన్నాథ మిశ్రా ప్రకటించారు.

వరద బాధితుల సహాయానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను అయన వివరిస్తూ, వారికోసం మొదటిదశలో 12,000 గృహాలు ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పారు. వాటిలో 2,000 ఇళ్ళు పాట్నాలో నిర్మిస్తారు.

గంగానది వరద హెచ్చుతూ, తగ్గుతూ వుండగా నేపాల్‌లోని బారాహక్షేత్రావద్ద కోసీనది త్వరగా పొంగుతున్నది.

సోనేనది నీటిమట్టం ప్రమాద పట్టం కంటే తక్కువగా వున్నది.

దరేలి, బుర్గిగండక్, కమలా, బగమతి నదులు పొంగుతున్నాయి.

36 గంటలలో 10 సెంటీమీటర్ల పైగా వర్షం

అజ్మీర్, సెప్టెంబరు 15—గత 36 గంటలలో 10 సెంటీమీటర్లకు పైగా ఇక్కడ వర్షం కురిసిన ఫలితంగా పౌర జీవితం దెబ్బతిన్నది.

నగరానికి నీరు సప్లయిచేసే ప్రధాన జలాశయం అనాసాగర్ పొంగి వందలాది యిళ్ళలోకి నీరు ప్రవేశించింది. పెక్కు పల్లపు ప్రాంతాలు ఒకమీటరులోతు నీటిలో వున్నాయి. రోడ్లు నీటిలో మునిగిపోయిన కారణంగా వాహనాల రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

వర్షపు గోదావరిజిల్లా పెద్దపాడు కరణం శ్రీ కరెడ్ల సుబ్బయ్య ఆత్యయిక పరిస్థితి వున్నంతవరకు తమపని వచ్చే జీతంలో గతనెలనుంచి దెలకు 15 రూపాయలను మినహాయించి తీసుకోవడానికి జిల్లాకలెక్టరుకు వ్రాసిఇచ్చారు. ఇదిగాక బీహారు వరద బాధితులకు 25 రూపాయలను ఆయన విరాళంగా పంపారు.

జనవాక్యం

బస్సు ప్రయాణం: విషాదాను భూతి

ఎనిమిదవ తేదీన తెనాలిలో పని ముగించుకొని మా స్వగ్రామమైన మోపర్రకు రావడానికి ఒంటి గంట బస్సులో మా గ్రామం నుంచి వెళ్ళే తెనాలి-పొన్నూరు బస్సులో ఎక్కాను.

పెదరాపూరు వంతెన దగ్గరకు వచ్చిన తరువాత ఒకవైపున లారీ, ఒకవైపున కొట్లూరు బస్సు, ఎదర మగ్గురు ప్రయాణీకులు నిలచివుండడంతో డ్రయివరు బస్సును కొంచెం తూర్పుకు మళ్ళించాడు.బ్రేకులు పనిచేయనందువల్ల బస్సు ఆగక, వంతెన గోడను బ్రద్దలు చేసికొని తూర్పువైపున వున్న నిడాంపట్నం కాల్వలోకి పోయి బోల్తాపడినది.

బస్సులో వున్న ప్రయాణీకులు ఏడ్పులు, హాహాకారాలను సాగించారు. అనేకమందికి గాయాలు తగిలాయి. నాకు బస్సు సీటు ఇనుపకమ్మీమీద పడడంచేత భుజం, వీపు దెబ్బతిన్నది. డిశ్శోనివారు అందరిని బయటకు తీశారు.

రెండుగంటలపాటు స్మృతి తప్పిపడిపోయినా, ప్రథమ చికిత్సలేదు.

నేను మాత్రం తరువాత టాక్సీ మాట్లాడుకొని ఎలాగో ఇంటికి చేరాను. కాని, నేను మన స్మృతిలోలేను. మిగిలిన వారు తరువాత ఏమైపోయారో తెలియలేదు.

ఆర్.టి.సి.వారు అమూల్యమైన ప్రాణాలను పోగొట్టేకంటే బ్రేకులు పనిచేయనట్టి పాత బస్సులను మూల పడవేయడం ఎంతైనా మంచిది. డబ్బును ప్రధానంగా చూసుకొనక, సేవను ప్రధానంగా చూసుకొనే వ్యక్తులను అన్ని రంగాలలో నిలుమించడం మంచిది.

మూడు రోజుల తరువాత స్పృహ కలిగిన పిదప ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

కొదాలి లక్ష్మీనారాయణ,
మోపర్రు. గుంటూరు జిల్లా

పైనంపల్లి వద్ద పాలేటిమీద వంతెన నిర్మాణావశ్యకత

ఖమ్మం నుంచి కోదాడుకు వచ్చే మార్గంలో పైనంపల్లిని దాటగానే పాలేరు నదిమీద ఎప్పటిదో పాతదైన చిన్న వంతెన వున్నది. పైగా ఇది రూపుట్టానికే వుంటుంది. బాగా వర్షాలుపడినప్పుడు దీనిమీద రాకపోకలన్నీ నిలిచిపోతాయి. గత సంవత్సరంలో వర్షాంపల్లి బస్సుల రాకపోకలు సంభించిపోవడం, ఆర్.టి.సి. బస్సు లారీ పడిపోవడం కూడా జరిగినది. చిన్నవర్షం పడినా ఈ వంతెన మీదుగా నీరు ప్రవహించడం, రాకపోకలకు అంతరాయం కలగడం జరుగుతున్నది.దీనివలన ఖమ్మంనుంచి కోదాడు, మిర్యాలగూడెం, నాగార్జునసాగర్, విజయవాడ ప్రాంతాలకు వెళ్ళే బస్సులన్నీ నిలిచిపోవడం ప్రజలకు చాలా ఇబ్బందిని కలిగిస్తున్నది.

మామూలుగా కోదాడునుంచి రెండు రూపాయల ఛార్జీలో ఖమ్మం చేరే ప్రజలు ఈ వంతెనమీద నీరు రావడంవలన ఆరు రూపాయల ఖర్చుతో సూర్యాపేట మీదుగా ఖమ్మం చేరవలసివస్తున్నది. ఇది ప్రజలకు తీవ్రమైన అసౌకర్యాన్ని, కాలయాపనను కలిగిస్తున్నది. గత సంవత్సరంనుంచి సాగర్ జలాలు, పొలాలలోని నీరు, వర్షపునీరు ఒకదానికొకటి తోడై తరచుగా ఈ వంతెన మీదుగా ప్రవహించడం, బస్సులన్నీ ఆగిపోవడం జరుగుతున్నది. దీనిని ఇలాగే కొనసాగిస్తే ప్రాణాపాయం కూడా జరగవచ్చు. ఎంతో ధననష్టం జరుగుతున్నది. ప్రజలకు ఎంతో ఇబ్బందికలుగుతున్నది.

ప్రభుత్వంవారు ఈ విషయమై ఏ మాత్రం ఆలస్యంలేకుండా సత్వరమే కొత్త వంతెన నిర్మాణాన్ని చేపట్టి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మేలుచేకూరుస్తారని ఆశిస్తున్నాను.

నెల్లూరి సత్యనారాయణ,
రెడ్డిపాలెం, కోదాడ, నల్లగొండజిల్లా

మధిరలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదల ఆవశ్యకత

మధిర ఖమ్మం జిల్లాలో తాలూకా కేంద్రం. 15 వేలమంది జనాభా వున్నది. ప్రధానమైన రైల్వేమీద వుండి కూడా పట్టణానికి సరయిన ప్రయాణ సౌకర్యాలు లేవు.

ఇటు విజయవాడ, అటు హైదరాబాద్ వెళ్ళడానికి ఇక్కడ ఆగేది రాత్రివేళ నడిచే ఒకే ఒక్క ఎక్స్‌ప్రెస్ రైలు మాత్రమే. అందుచేత ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది.

రైల్వేఅధికారులు మధిరలో 'గోల్కొండ ఎక్స్‌ప్రెస్'ను 'లింక్ ఎక్స్‌ప్రెస్'ను ఆపి సరయిన ప్రయాణ సౌకర్యాలను కలుగచేయవలసినదిగా కోరుతున్నాను.

ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు,
కార్యదర్శి, వర్తకసంఘం, మధిర

కొత్త ఇంగ్లీషు పుస్తకం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

75 సంవత్సరాలు దాటిన వయస్సులో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు పదవీ వ్యామోహాన్ని అంటగట్టలేము. ఆయన పదవినే కోరితే, దాన్ని ఎప్పుడో సంపాదించి వుండేవాడు.

ఆయన పెద్ద వివేకవంతుడు కావచ్చు, కాకపోవచ్చు. కాని, ఆయన సిద్ధాంతాలు, నీతి నియమాలు లేనివాడుమాత్రం కాడు. ఆయన జీవితంలో వచ్చిన ఎగుడు దిగుడులు, దానిలోవచ్చిన అనేక తాడుదూడలకు కారణాలు ఆయా కాలాలలో కానవస్తున్న సిద్ధాంతాలు, విధానాలు సరైనవనే దృఢ విశ్వాసం ఆయనకు కలగడం వల్లనే. ఇందువల్ల, ఆయన చపలచిత్తుడన్న ఆరోపణ రావచ్చు. అయితే, తన అభిప్రాయాలు మార్చుకోరాదన్న కారణంలో తన విశ్వాసాలను మాత్రం ఆయన ఎన్నడూ విడనాడలేదు.

అజిత్ భట్టాచార్య వ్రాసిన "జయప్రకాశ్ నారాయణ్: ఏ పొలిటికల్ బయోగ్రఫీ" అన్న పుస్తకాన్ని చదివితే,జయప్రకాశ్ జీవిత లక్ష్యాలపట్ల గౌరవం కలుగుతుంది.

(వికాస్ పబ్లిషింగ్‌హౌస్, 5. దర్యాగంజ్, అన్సారీ రోడ్డు, ఢిల్లీ–6. వెల: 30 రూపాయలు) ఈ పుస్తకమంతా అయనపట్ల ప్రశంసాభావమే కానవస్తుందికాని, అది కేవలం భజ

తొలిదశలోనే రోగనిదానం, చికిత్సవల్ల నూటికి 80 మంది కాన్సర్ వ్యాధిగ్రస్తులకు స్వస్థత

కాన్పూర్, సెప్టెంబరు 15 — దేశంలో సాధారణంగా కానవచ్చే రకరకాల కాన్సర్ వ్యాధులలో నూటికి 80 వరకు తొలిదశలోనే వ్యాధి ఇతర భాగాలకు వ్యాపింపకుండా వున్న చోటనే వున్న దశలోనే కనుగొని చికిత్స చేసినట్లయితే పూర్తిగా నివారించడం సాధ్యపడుతుంది.

స్థానిక జె. కె. రేడియాలజి. కాన్సర్ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ పి. కె. హల్దార్ ఈ అభిప్రాయం వెల్లడించారు.

అసలు కాన్సర్ వ్యాధికి కారణమేమిటో ఇంతవరకు తెలియకపోయినా కాన్సర్‌కు దారితీయగల వాతావరణ ప్రభావాలు, వ్యాధికారక అంశాలు, కాన్సర్ పొడచూపడానికి కారణమయ్యే పరిస్థితుల విషయమై ఇప్పుడు విశేషమైన సమాచారం లభ్యమవుతున్నదని యు. ఎన్. ఐ. విలేకరితో చెప్తూ ఆయన అన్నారు.

కాన్సర్ వ్యాధిని అదుపుచేయగల కార్యక్రమం అవసరమని, ఆ కార్యక్రమంలో వ్యాధిని తొలిదశలోనే కనుగొనడం, వ్యాధి రాకుండ సంబంధించిన ప్రమాద సూచనలను ప్రజలకు ఎరుకపరచడం, అలవాట్లను మార్చుకోడం వుంటాయని అట్టి కార్యక్రమం అవసరమని డాక్టరు హల్దార్ అన్నారు.

ఆయనకు ఇటీవల లండన్‌లోని రేడియాలజీ రాయల్ కాలేజిలో ఫెలోషిప్ వచ్చింది.

రేడియంను ఉపయోగించి మర్మావయవానికి వచ్చే కాన్సర్‌కు చికిత్స చేసే పద్ధతిని ఆయన కనుగొన్నారు. ఆ చికిత్సా విధానాన్ని ప్రపంచమంతా అంగీకరిస్తున్నది. పైపైనే రేడియోథెరపీ చేసి రొమ్ము కాన్సర్ (బ్రెస్ట్ కాన్సర్‌ను) నివారించడంవల్ల మొత్తం రొమ్మునే తీసివేయవలసిన ఆవశ్యకత అవసరం వుండదు. అట్టి చికిత్సా పద్ధతిని రూపొందించింది డాక్టర్ హల్దార్.

ఆయన అందన ప్రకారం ప్రతి పది లక్షల మంది భారతీయులలో రెండు వేలమంది కాన్సర్‌తో బాధపడుతున్నారు. సంపన్న దేశాలలో అయితే మూడు వేల మంది వరకు వుంటారని, వ్యాధి విషయంలో ప్రజలు అజ్ఞానులై, వ్యాధి నిర్ణయం ఏర్పాట్లు పెరిగితే ప్రజలు జాగరూకులై వున్నట్టు అధారంగా తమ వద్దకు వచ్చే కేసుల సంఖ్య పెరుగవచ్చునని డాక్టర్ హల్దారు అన్నారు.

అంతపెద్ద సంఖ్యలో వచ్చే కేసులను కనుగొని నివారించడం చాల కష్టసాధ్యమని, అయితే వ్యాధిని నిరోధించడానికి దూరదృష్టితో ఆలోచించిన కార్యక్రమం అవసరమని ఆయన పేర్కొన్నారు.

కాన్సర్ వ్యాధిని నివారించడం, నయంచేయడానికి రెండు మార్గాలు వున్నాయని, అవి శస్త్రచికిత్స, రేడియోథెరపీ అని ఈ రెండు పద్ధతులను కలిపికాని ఏ ఒక్కటికాని ఉపయోగించవచ్చునని ఆయన వివరించారు.

ఇతర చికిత్సా పద్ధతులైన రేడియో యాక్టివ్ ఐసోటోప్స్, హార్మోన్ చికిత్స, ఔషధ సేవనం దారోపశమనానికి ఉపయోగపడతాయని, ప్రధాన చికిత్సకు అనుగుణంగా వుంటుందని ఆయన పేర్కొన్నారు.

తమ సంస్థలో సంవత్సరానికి అయిదువేల కొత్త కాన్సర్ కేసులు చూస్తూ వుంటారని, బొంబాయిలోని టాటా సంస్థ తరువాత దేశంలో తమ సంస్థ మాత్రమే పెద్దదని డైరెక్టర్ తెలియజేశారు.

అత్యంత ఆధునికమైన చికిత్సా విధానాలు, పరికరాలను తమ సంస్థలో ఉపయోగిస్తున్నట్టు డాక్టర్ హల్దార్ ప్రకటించారు. లీనియర్ యాక్సిలరేటరు అనే పరికరం మినహా అన్ని సాధనాలు కలవని. ఆ పరికరం ప్రయోజనం కూడా పరిమితమైనదే నని అన్నారు.

కాన్సరు పందులను ఉత్పత్తి చేయడం అత్యవసరమని, వాటిలో చాలవరకు దిగుమతి చేసుకొంటున్నామని డాక్టర్ హల్దార్ పేర్కొన్నారు.

మరణాలను తగ్గించడం వల్ల కాన్సరు వ్యాధి చికిత్స విశిష్టతను నిర్ణయించజాలమని, చికిత్స వల్ల రోగి ఎంత కాలం జీవించగలడన్న అంశం పైన మాత్రమే నిర్ణయించవచ్చునని ఆయన అన్నారు.



హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో స్వచ్ఛంద రక్తదాన పథకానికి బేగం అబీదా అహమ్మద్ ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో. గవర్నర్ శ్రీ ఎన్. చెంచులరెడ్డి అధ్యక్షత వహించారు. ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు శ్రీమతి కె. రాజ్యలక్ష్మినికూడా ఫోటోలో చూడవచ్చు

సౌరశక్తిని నిల్వ చేయడానికి ఆధునికమైన పద్ధతులు

బొంబాయి, సెప్టెంబరు 14—సౌరశక్తిని వాణిజ్యావసరాల కోసం పెద్ద ఎత్తున సేకరించి, నిల్వ చేయడానికి పద్ధతులను ఆస్ట్రేలియాలోని నేషనల్ యూనివర్శిటీకి చెందిన శాస్త్రజ్ఞుల బృందం కనుగొన్నట్టు "న్యూక్లియర్ ఇండియా" పత్రికలో పేర్కొన్నారు. ఈ పత్రికను భారత అణుశక్తి శాఖ ప్రచురిస్తుంది.

ఈ కొత్త పద్ధతులు భవిష్యత్‌లో సౌరశక్తిని హైడ్రోజన్ వరకు నిల్వ వుంచదగిన, ఎగుమతికి వీలైన ఇంధనం మాదిరి, లేక ఎరువుల ఉత్పత్తికి మౌలిక వస్తువువరకు వుంచుతాయి.

సౌరశక్తిని పెద్ద ఎత్తున వినియోగించడంకోసం మూడునుంచి నాలుగు మీటర్ల వ్యాసం గల "పెరాబలా" రూపంలో వుండే అద్దాలను ఉపయోగించి, వాటిని బదు చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో సూర్యునికి అభిముఖంగా పుంచి, కంప్యూటర్ వున్న కేంద్రంద్వారా కంట్రోల్ చేయాలని కార్టన్ అనే శాస్త్రజ్ఞుడు పేర్కొన్నారు.

సౌరశక్తిని నీటినుంచి హైడ్రోజన్ ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే అవకాశాలున్నాయని ఆయన అన్నారు. అమోనియా తయారీకి కూడా దీనిని ఉపయోగిస్తారు. నత్రజని ఎరువుల ఉత్పత్తికి అమోనియా ముఖ్యమైన వస్తువు.

సంగ్రహ వార్తలు

జార్జిటౌన్‌లో వ్యాపారి అరెస్టు

జార్జిటౌన్, సెప్టెంబరు 14— పిల్లలకు అవసరమైన పాలడబ్బాల వంటి వాటిని అక్రమంగా నిల్వచేసిన నేరానికి గాను నగరంలోని ఒక ప్రముఖ వ్యాపారిని మిసా నిబంధన క్రింద నిన్న అరెస్టు చేశారు. ఈ వ్యాపారిని గత నెలలో ఒకసారి అరెస్టుచేయడం, విడుదల చేయడం జరిగింది.

కళాఖండంపై కత్తితో గాట్లు

అమ్‌స్టర్‌డామ్, సెప్టెంబర్ 14 — ఇక్కడి మ్యూజియంలోగల 17వ శతాబ్దం నాటి రెంబ్రాంట్ కళాఖండంపై ఒక దుండగుడు నేడు కత్తితో గాట్లుపెట్టాడు.

మ్యూజియం గార్డులు ఆ దుండగుని ఎట్టుపని పోలీసులకు అప్పగించారు. ఈ చిత్రాన్ని 1642లో చిత్రించారు. అమ్‌స్టర్‌డాం చర్చియాత్రికులను ఈ చిత్రం విశేషంగా ఆకర్షిస్తుండేది.

ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తికి ఆటంకం

గోరఖ్‌పూర్, సెప్టెంబరు 14 — ఇక్కడి ఎరువుల కర్మాగారంలోని ఒక సెక్షన్‌లోని విద్యుత్ తీగలలో అగ్నిప్రమాదం సంభవించిన కారణంగా ఫ్యాక్టరీలో ఉత్పత్తికి ఆటంకం కలిగింది.

ఈ అగ్ని ప్రమాదాన్ని వెంటనే కనుగొన్న అధికారులు విద్యుత్ సరఫరాను ఛేదించడంద్వారా ఫ్యాక్టరీకి అపారనష్టం సంభవించకుండా కాపాడగలిగారు.

మైసూరులో తిరిగి దసరా ఉత్సవాలు

మైసూరు, సెప్టెంబరు 14— దేశ ప్రఖ్యాతి గాంచిన మైసూరులో దసరా ఉత్సవాలను ఈ ఏడాది నుంచి తిరిగి నిర్వహించడానికి వివిధ రంగాలకుచెందిన స్థానిక ప్రముఖులతో ఒక కమిటీ ఏర్పడింది.

మైసూరు రాజవంశం వారు అనేక సంవత్సరాలుగా నిర్వహించిన ఈ ఉత్సవాలను 1972 నుంచి నిలిపివేయడం జరిగింది.

ఈ ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ ఆరవ తేదీనుంచి 45 రోజులపాటు ఎగ్జిబిషన్ ఒకదానిని కూడా ఏర్పాటుచేస్తారు.

సమాజ సేవలో సహకార సంఘాల గురుతర పాత్ర

విజయవాడ సభలో మంత్రి శ్రీ వెంకట్రావు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 14— సమాజానికి సేవచేయడంలో సహకార సంఘాలకు గురుతరమైన బాధ్యత వున్నదని, సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహాన్ని అంతటిని కల్పించగలదని రోడ్లు, భవనాల మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

ఉపాధికల్పన కార్యక్రమంకింద ఐదు నెలల శిక్షణ కోర్సు ముగిసిన సందర్భంగా ఇక్కడి కోర్ అపరేటివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వీడ్కోలు ఉపన్యాసం చేస్తూ, ప్రధానమంత్రి 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో సహకారరంగం ప్రముఖమైనదని, దీనిని జయప్రదం చేయడంలో శిక్షణ పొందిన అభ్యర్థులు ప్రముఖ పాత్ర వహించవలసి వున్నదని శ్రీ వెంకట్రావు ఉద్బోధించారు.

ఈ కోర్సులో శిక్షణ పొందిన దాదాపు 168 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైన తదుపరి స్థాపిత గల గ్రామీణ సహకార పరపతి సంఘాలలో "కార్యదర్శి"లుగా నెలజీతంపై నియమింపబడుతారు. వీరంతా నిరుద్యోగులైన మెట్రిక్యులేట్లు.

సహకార సంఘాల నిధులు దుర్వినియోగంకాకుండా అప్రమత్తంగావుండాలని కూడా శ్రీ వెంకట్రావు విజ్ఞప్తిచేశారు.

ఇన్‌స్టిట్యూట్ భవన నిర్మాణానికి స్థలం యివ్వవలసిందన్న కోర్కెను మంత్రి ప్రస్తావించి, తగిన స్థలం చూచి ఎన్నిక చేసినట్టయితే, అది ఇన్‌స్టిట్యూట్‌పు వచ్చేటట్టు అయా శాఖల అధికారులతో సంప్రతించి సహాయం చేయగలనని హామీ యిచ్చారు.

తొలుత ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ సి. ఎస్. చలపతిశాస్త్రి నివేదిక సమర్పిస్తూ, 1960 లో సంస్థ స్థాపించినప్పటి నుంచి మొత్తం 2770 మంది అభ్యర్థులు శిక్షణ పొందారని తెలిపారు.

ఉపాధికల్పన కార్యక్రమం కింద శిక్షణ పొందుతున్న ఈ అభ్యర్థులు రేపటి నుంచి పరీక్షకు హాజరుకాగలరని ఆయన చెప్పారు.

ఇన్‌స్టిట్యూట్‌లో ప్రెసిడెంటు శ్రీ వై. వి. సుబ్రహ్మణ్యం సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమాచార కేంద్రం సందర్శన

అనంతరం మంత్రి శ్రీ వెంకట్రావు రాష్ట్రసమాచార కేంద్రం నిర్వహిస్తున్న గ్రంథాలయం, పరన మందిరాలను సందర్శించారు.

పరనాలయంలో చేసిన ఏర్పాట్లను, గ్రంథాలయంలో అందుబాటులో వుంచిన రిఫరెన్స్ పుస్తకాలను చూసి మంత్రి ప్రశంసించారు.

సమాచార కేంద్రం అసిస్టెంటు డైరెక్టరు శ్రీ భంగారు పర్వతాలరావు మంత్రికి స్వాగతం పలికారు.

సంపద తెచ్చిన సమస్యలు

ట్రిపోలీ, సెప్టెంబరు 14— పెట్రోలియం వల్ల లిబియా భోగభాగ్యాలలో తులతూగడమే కాక సమస్యలలో సతమతమైపోతున్నది.

లిబియా జన సంఖ్య 25 లక్షలు. కష్టపడి పనిచేయవలసిన అగత్యం లేదు. సవిశాలమైన సహారా ఎడారి భూగర్భంలో గల పెట్రోలియం సంపదవల్ల విప్లవ ప్రభుత్వానికి తలసరి సంపత్సరానికి 2000 డాలర్ల పన్ను లభిస్తున్నది.

లిబియా ప్రజలకు వ్యాధులు వచ్చే సయం చేసేది పాకిస్తానీ డాక్టర్లు. ఫ్యాక్టరీలు యుగోస్లావియా ఇంజనీర్లు నిర్మిస్తారు. హోటళ్ళలో సప్లయర్స్ ఈజిప్షియన్స్. ఇక్కట్యూనిషియన్స్ వీధులు శుభ్రం చేస్తారు.

దేశంలో గల ఏడు లక్షల మంది కార్మికులలో నాల్గవ వంతు ఇతర దేశాల వారు.

దేశంలో వచ్చిన విప్లవాన్ని లిబియన్ ప్రజలు బూరా అని అంటారు. తమ దేశంలో వచ్చిన విప్లవం గురించి ప్రజలు తరచు చెప్పుకొంటారు. అయితే ఇప్పుడు పరిస్థితి తల్లకిందులైంది. లిబియా సమాజంలో ఎవరు ఎవరికి పరాధీనులైనారో తెలియడంలేదు.

పోలీసులతో ఘర్షణలో నక్సలైట్ మృతి : నల్లమలై అడవులలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15— కర్నూలు సబ్ డివిజన్‌లోని నల్లమల అడవులలో ఈరోజు తెల్లవారుజామున పోలీసుదళాలకు, నక్సలైట్లకుమధ్య జరిగిన కాల్పులలో ఒక నక్సలైట్ మృతి చెందినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మృతి చెందిన నక్సలైట్, గుంటూరు జిల్లాలోని చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌పై దాడిచేసిన నుంకన్న అని పోలీసులు భావిస్తున్నారు. అతని చేతిపై నుంకన్న అని పచ్చబొట్టు పొడవడంవల్ల పోలీసులు ఈ అభిప్రాయానికి వచ్చారు.

నల్లమలలో నేరాలు చేయడానికి నక్సలైట్లు పథకం వేసుకున్నారని తెలిసి కర్నూలులోని పోలీసు దళం వారిని ఎదుర్కొనేందుకు పోగా, రైడులూటి సమీపంలోని రాళ్ళవాగువద్ద 12 లేక 15 మంది నక్సలైట్లు తారసపడినారని. ఉభయ వర్గాల మధ్య కాల్పులు జరిగాయని వర్తమానంలో పేర్కొన్నారు.

నక్సలైట్లు పారిపోగా, నుంకన్న మృతదేహం కన్పించింది.

నుంకన్నవద్ద ఒక నాటు తుపాకి, మందుగుండు సామగ్రి, మూడు నాటు బాంబులు, బల్లెం, కత్తి వంటి సామగ్రి. ఆహార పదార్థాలు పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

పోలీసుల ఆదర్శం

కర్నూలు, సెప్టెంబరు 15 — జిల్లాలోని పోలీసులందరు ప్రధాని వరద బాధితుల సహాయనిధికి ఒక రోజు వేతనం విరాళంగా యిస్తున్నట్లు కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసరావు మొన్న విలేకరులకు తెలియజేశారు. ఆ మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేస్తారు.

శిశువులను బలిగొంటున్న వింత ఉదరకోశ వ్యాధి

నేపిల్స్, ఇటలీ, సెప్టెంబరు 15— ఇక్కడవున్న ఒక ప్రైవేటు ప్రసూతి వైద్యశాలలో ఆకస్మికంగా ఉదరకోశ సంబంధమైన వ్యాధి వ్యాపించి పుట్టిన 12 మంది శిశువులు మరణించారు.

నిన్న ఒక్కరోజులోనే ఇద్దరు పిల్లలు మరణించినట్టు ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. మరి నలుగురు పిల్లల పరిస్థితి విషమంగా వుంది. 24 మంది పిల్లలు కోలుకుంటున్నారు. అయిదు రోజుల క్రితం ప్రారంభమైన ఈ వ్యాధిని గురించి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

బీహార్‌లో గంగానదికి వరదలు

పాట్నా, సెప్టెంబరు 14—అలహాబాద్ నుంచి పాట్నా వరకు నీటి మట్టం పెరుగుతున్న గంగానది హుంఫీర్ జిల్లాలో 300 గ్రామాలను నీట ముంచినట్టు ఇక్కడకు అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

గంగా, కోసీ, ఘాఘ్రా, బర్హి, గండక్, కమల,అధ్వారా నదులవల్ల దక్షిణ,ఉత్తర బీహార్‌లో పలుచోట్ల వరద ప్రమాదం ఏర్పడింది.

బందరు రేవు అభివృద్ధి

(1 వ పేజీ తరువాయి)

పరిశీలించడానికి రాష్ట్ర మంత్రులు శ్రీవసుమోలు వెంకటరావు, శ్రీదామోదరం మునుస్వామి, శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, రేవుల శాఖ డైరెక్టర్ కెప్టెన్ ఎం. సత్యానందం ఇక్కడకు వచ్చారు. స్థానిక రేవు అధికారి కెప్టెన్ కె. సుబ్రహ్మణ్యం రేవులో జరుగుతున్న పనిని గురించి వివరించారు.

రేవు అభివృద్ధి పని నిలిచిపోవడం గురించి మంత్రి శ్రీ మునుస్వామిని 'ఆంధ్రజ్యోతి' విలేకరి ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వంవద్ద తగినిధులులేవని, కేంద్ర ప్రభుత్వంనుంచి సహాయం లభించనిదే ఈ రేవు అభివృద్ధిచెందజాలదని సమాధానమిచ్చారు.

బందరు రేవును "శాండ్ పంపు" స్థానే ఒక డ్రెడ్జెర్‌ను కొనుగోలుచేయడం జరిగింది. అయితే అది చెడిపోగా దాన్ని కాకినాడలో మరమ్మత్తు చేస్తున్నారు. 15 లక్షల ఖర్చుతో కార్గో బోట్లను తయారు చేయాలని, సంకల్పించారు. అయితేఇప్పటికి రెండుమిడిబోట్లు మాత్రమే తయారైనవి.

మంత్రికి స్థానిక శాసన సభ్యుని మెమొరాండం

స్థానిక శాసనసభ్యుడు శ్రీ పెదసింగు లక్ష్మణరావు మంత్రి శ్రీ మునుస్వామికి ఒక మెమొరాండం సమర్పిస్తూ కడలూరులో 800 కార్గోబోట్లు కలవని, వాటిని బందరు రేవుకొసం కొనుగోలు చేయాలని సూచించారు.

స్థానిక రేవు అధికారికి బందరు రేవు అభివృద్ధి పథకాల అమలుకు సంబంధించి హెచ్చు అధికారాలు ఇవ్వాలని కూడా ఆయన కోరారు.

ఈ విషయాలన్నింటిని మంత్రివర్గ సమావేశంలో పరిశీలించగలమని మంత్రులు హామీ నిచ్చారు.

"కాంక్రీట్ వెల్డింగింగ్" పథకం క్రింద ఇప్పటికి ఎనిమిది దిమ్మలను నిర్మించారు. ఇవి ఇప్పటికి 30 అడుగులు మాత్రమే దిగాయి. వీటి నిర్మాణం పూర్తి అయినప్పుడు సముద్రం లోపల వున్న నౌక వద్దకు కార్గో పడవలు వెళ్ళడానికి రెండుగంటల కాలం, మూడు మైళ్ళ దూరం తగ్గుతుంది.

సముద్రం లోపలికి వెళ్ళి పాతకాల్వను మూసివేసి కొత్త కాల్వను త్రవ్వడం కూడా అవసరమని భావిస్తున్నారు.

కృష్ణా జిల్లా తాలూకా కేంద్రాలలో సూపర్‌బజార్‌ల ఏర్పాటుకు కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 14— కృష్ణా జిల్లాలోని వివిధ తాలూకా కేంద్రాలలో సూపర్‌బజార్‌ల ఏర్పాటుకు అధికారులు చురుకుగా చర్యలు గైకొంటున్నారు. నిత్యావసర వస్తువుల పంపిణీని విస్తరించేసి, గ్రామీణ ప్రాంతాలకు సక్రమంగా, సరసమైన ధరలకు అందజేయాలన్న లక్ష్యంతో అన్ని తాలూకా కేంద్రాలలో సూపర్‌బజార్‌లు ఏర్పాటుచేయాలన్న ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఈ కృషి జరుగుతున్నది.

గుడివాడ, నూజివీడు, నందిగామ, జగ్గయ్యపేటలలో సూపర్‌బజార్‌ల ఏర్పాటుకు వీలుగా సంఘాలు ఇప్పటికే రిజిస్టరు అయ్యాయి. సూపర్‌బజార్‌ల రిజిస్ట్రేషన్‌కు ప్రాతిపదికగా 15 వేల రూపాయల వాటా ధనం సేకరించివుండాలని అధికారులు నిర్ణయించారు.

బందరులో ఇదివరకే సూపర్‌బజారు వున్నది. కంకిపాడులో వాణిజ్య కేంద్రం ఏర్పాటుకు, అవనిగడ్డలో సూపర్‌బజారు ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

వీటిలో కొన్ని అక్టోబరు రెండవ తేదీకి ప్రారంభించే అవకాశాలు వున్నాయి.

టిప్పు సుల్తాన్ వారసునికి సహాయం

బెంగుళూరు, సెప్టెంబరు 14—టిప్పు సుల్తాన్ వంశీకుడైన హైదరాలీ షాకు సహాయం నిమిత్తం ఒక ప్రత్యేక ట్రస్టును ఏర్పాటు చేయాలని కర్నాటక ప్రభుత్వం యోచిస్తున్నది.

ప్రస్తుతం హైదరాలీ షా కలకత్తాలో వున్నాడని ఆయన బెంగుళూరులో స్థిరపడి, జీవనోపాధిని సంపాదించుకొనడానికి ఈ ట్రస్టు ఉపకరిస్తుందని. ఈ విషయంలో ఏర్పాటైన కమిటీ కన్వీనరు, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి అయిన శ్రీఅస్సు రే నేడు పేర్కొన్నారు.

రాష్ట్రంలో 95 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి

కేంద్రంనుంచి తగు సహాయం లభిస్తే సాధ్యం

కాగలదని వ్యవసాయ శాఖ అధికారి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 14 — కేంద్రంనుంచి తగు సహాయం లభిస్తే బదవ పంచవర్ష ప్రణాళికలో మన రాష్ట్రపు లక్ష్యంగా నిర్ణయించిన 95లక్షల టన్నుల ఉత్పత్తిని గడువుకు ముందే సాధించగలమని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టరు శ్రీ బేగ్ నేడిక్కడ వెల్లడించారు.

వ్యవసాయ శాఖ సహాయ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బేగ్ ఈ విషయం పేర్కొన్నారు.

అధిక దాలుబడి వంగడాల సాగును హెచ్చించడం వల్లనే గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా అధికోత్పత్తిని సాధించగలిగామని, పంచవర్ష ప్రణాళికా ఉత్పత్తి లక్ష్యాల సాధన విషయంలో తన ఆశాభావానికి కూడా ఇదే కారణమని ఆయన అన్నారు.

1972-74 సంవత్సరాలలో అధిక దిగుబడి వరి వంగడాలు వాడిన ప్రాంతం రెట్టింపయినదని, ప్రస్తుతం వరి సాగవుతున్న 3330 వేల హెక్టార్లలో 24 వేల హెక్టార్లలో అధికదాలుబడి వంగడాలను ఉపయోగించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఈ విత్తనాల వాడకం పరితంగా హెక్టారుకు దిగుబడి 1248 కిలోల నుంచి 1604 కిలోలకు పెరిగిందనికూడా ఆయన అన్నారు.

1964-65 లో రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 77 లక్షల టన్నులు కాగా, గత సంవత్సరం అది 87 లక్షల టన్నుల స్థాయికి పెరిగిందని ఆయన అన్నారు.

1976-77 లో 90 లక్షల టన్నుల ధాన్యాలను ఉత్పత్తి చెయ్యాలన్నది మన లక్ష్యంకాగా, ఈ స్థాయికి గత సంవత్సరమే చేరుకొనగలిగామని ఆయన పేర్కొని, ఈ ప్రగతికి కారణమైన అంశాలను వివరించారు.

కోయంబత్తూరులో ప్రముఖ సోషలిస్టు పార్టీ నాయకుల సమావేశం

వివిధ సమస్యలపై చర్చలు

కోయంబత్తూరు, సెప్టెంబరు 14 — పశ్చిమబెంగాల్, బీహార్, యు. పి., ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడులకు చెందిన ప్రముఖ సోషలిస్టుపార్టీ నాయకులు కొందరు ఈ నెల 11, 12 తేదీలలో ఇక్కడ సమావేశం జరిపారు.

పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. గోరే, ఆత్యయికస్థితిపై ఇటీవల తాను ప్రధానిలో జరిపిన చర్చలను వివరించారు.

అవాయం, సంపద పునఃపంపిణీకి, ఉపాధి సౌకర్యాల కల్పనకు, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి సమర్థమైన చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు

బీహార్, ఇతరచోట్ల వరద బాధితులపట్ల సమావేశం తీవ్ర ఆదుర్దా వ్యక్తం చేసింది. వారిపట్ల పూర్తి సానుభూతి వ్యక్తం చేసింది.

శ్రీ బారువా కేరళ పర్యటన

తిరువేంద్రం, సెప్టెంబరు 14— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి.కె. బారువా ఈ నెల 26 నుంచి రెండు రోజులపాటు కేరళలో పర్యటిస్తారు. పి.సి.సి. అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంటోనీ నేడిక్కడ ఈ విషయం తెలిపారు.

"యువతరం నిర్మాణాత్మక పథకాలను ప్రారంభించాలి"

—ప్రధాని శ్రీమతి ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 — మన జాతి పునాదులను పటిష్ఠం చేసేందుకుగాను నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టాలని; నిజాయితీ, కర్తవ్య దీక్షలో అమలు పర్చాలని ప్రధాని శ్రీమతి ఇందిర నేడు యువతరానికి హితవు చెప్పారు.

ఢిల్లీ ప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అమె అలా అన్నారు.

సమాజంలోని బలహీనవర్గాల పరిరక్షణను కర్తవ్యగా నిష్ఠతో యువకులు పనిచేసినప్పుడే సమాజం పురోగమించగలదని ప్రధాని పేర్కొన్నారు.

బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ వరద బాధితుల సహాయార్థం సేకరించిన వస్తువులను ప్రధానికి అందజేసే నిమిత్తం ఈ ప్రతినిధి వర్గం శ్రీమతి ఇందిరను నివాసగృహం వద్ద కలుసుకొన్నది.

యువజనులు నగర పారిశుద్ధ్యానికి కార్యక్రమం ప్రారంభించాలని ప్రధాని మంత్రి సూచించారు.

తొలుత యువజన కాంగ్రెసు ప్రెసిడెంట్ ప్రధాన మంత్రికి 30 వేలదుస్తులు, 20 టన్నుల ఆహారధాన్యాలు, వెయ్యి జతల పాదరక్షలు, మూడువేల రూపాయల నగదు, చెక్కులు అందజేశారు.

గుజరాత్ గవర్నరు శ్రీ కె. ఎ. విశ్వనాథ్ కేరళలో రెండు రోజులు పర్యటించడానికి 14 వ తేదీన త్రివేంద్రం వచ్చారు.

కార్మికుల అశాంతి చైనాలో పెక్కు ప్రాంతాలకు విస్తరణ

టోక్యో, సెప్టెంబర్ 15—చైనాలోని ఈశాన్యప్రాంతంలో, మరికొన్ని ప్రాంతాలలో కార్మికులలో అశాంతి ప్రజ్వరిల్లుతున్నట్టు అమెరికన్ పర్యాటకులు తిరిగివచ్చి ఎ. పి. వార్తా సంస్థ పేర్కొంటున్నది. కార్మికుల అశాంతి చెలరేగిన అన్ని ఫ్యాక్టరీలలో, కర్మాగారాలలో పికింగ్ ప్రభుత్వం సైనికులను దింపుతున్నట్టు ఆ వార్తలు తెలుపుతున్నాయి.

చెకియాంగ్‌లో సమ్మె చేస్తున్న కార్మికులను అణచివేసిన దేశంలోని సైనిక దళాలు అనంతరం మరికొన్ని ప్రాంతాలలో ఇదే విధమైన చర్యలు గైకొనవలసికి ఉపయోగిస్తున్నాయి. అయితే ఉత్పత్తిని పెంచడానికి సైనిక దళాలను చైనాలోని వివిధ ప్రదేశాలకు పంపినట్టు హాంగ్‌కాంగ్‌లో విడుదలైన చైనా రేడియో ప్రసారాలు పేర్కొంటున్నాయి.

చైనాలో కొరకం

టోక్యో, సెప్టెంబరు 15— చైనాలో అత్యధికంగా ధాన్యంపండే చోట్లలో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఏర్పడ్డాయని. అయితే ఆ ప్రాంతంలో ఇంకా మంచి పంటలు పండుతున్నాయని చైనా అధికార వార్తాసంస్థ చెప్పుకొంటోంది.

అయితే ఈ అంశానికి సంబంధించి నవి ఇంకా ఇతర వివరాలను వేటిని పేర్కొనడం జరుగలేదు.

కెరళలో బస్ లోయలోపడి సలుగురి దుర్మరణం

కొట్టాయం, సెప్టెంబరు 14—మున్నార్ సమీపంలోని కొండిలోయలలో నిన్న ఒక ప్రయాణీకుల వ్యాన్ పడిపోగా ఇద్దరు చనిపోయారు. 20 మందికి గాయాలు తగిలాయి.

వాడు కొచ్చిన్ నుంచి వర్సి ఉత్సవానికి హాజరయ్యే నిమిత్తంవెడుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

బస్ సముద్రంలోపడి 48 మంది మృతి

సాన్‌డాస్ (బ్రెజిల్), సెప్టెంబర్ 14— ఇక్కడ పశ్చిమంగా వంద కిలోమీటర్ల దూరంలో ఒక ప్రయాణీకుల బస్ నిన్న నదుల్లోకి పడిపోగా 48 మంది చనిపోయారని ఇక్కడ ప్రకటించారు.

ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగులగా, బస్ డ్రైవరుతో సహా ఎనిమిది మంది గాయపడినట్టు రక్షించుకోగలిగారు. ఇదే డ్రైవరు ఎదేళ్ళ క్రితం ఒక బస్ పడిపోయినప్పుడు జరిగిన ప్రమాదంలో కూడా 36 మంది చనిపోయారు.

సి. పి. ఐ. నుంచి 169 మంది సభ్యుల రాజీనామాలు

కలకత్తా, సెప్టెంబరు 14—భారత కమ్యూనిస్టుపార్టీ పురూలియా జిల్లా శాఖకు చెందిన 169 మంది సభ్యులు తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. పార్టీలో మమరాలు ఏర్పడి పార్టీ క్రమశిక్షణకు భంగం కల్గించడం, పార్టీ అధ్యక్షునిపై నిందా ప్రచారానికి పూనుకొనడం జరుగుతున్నదన్నట్టా తాము పార్టీనుంచి రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నట్టు వీరు పేర్కొన్నారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని, కాంగ్రెసు పార్టీ అభ్యుదయ విధానాలను ప్రతీప విప్లవ నిరోధ చర్యగా గాక, దేశరక్షణగా బలపరచడం అవసరమని కూడా వారు పేర్కొన్నారు.

"దేశనిర్మాణ కృషిని ముమ్మరం చేద్దాం"

కందిపప్పు కంటికి ఇంపుగా చేయడానికి ప్రమాదకరమైన రంగు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14— మెటానిల్ యల్లో

రష్యాతో స్నేహఒప్పందం రద్దుకు ఈజిప్టు అసెంబ్లీ విజ్ఞప్తి

పాలస్తీనావిమోచనసంస్థతోకూడాసంబంధాలు తెగతెంపులు చేసుకొనాలని సూచన

కయిరో, సెప్టెంబర్ 15— పాలస్తీనా విమోచన సంస్థతో సంబంధాలు తెగ తెంపులు చేసుకొనాలని, మాస్కోలో 15 సంవత్సరాల స్నేహ ఒప్పందాన్ని రద్దుచేసుకొనాలని ఈజిప్టు అసెంబ్లీ ప్రెసిడెంటు సాదత్‌ను కోరినట్టు మధ్య ప్రాచ్య వార్తాసంస్థ తెలియజేసింది.

ఈజిప్టు—ఇజ్రాయెల్ ఒప్పందంపై వచ్చిన విమర్శలను ప్రతిఘటించడానికి గైకొనవలసిన చర్యలగురించి చర్చించే నిమిత్తం ఈ సమావేశం దాదాపు నాల్గు గంటలపాటు జరిగింది.

సినాయి ఎడారిలో సేనల ఉపసంహరణకు మరొక ఒప్పందం కుదుర్చుకొనడానికి కృషిచేయాలని కూడా ఈ సమావేశం కోరింది.

విదేశాంగమంత్రి ఇస్మాయిల్ ఫామీ సమావేశంలో ప్రసంగిస్తూ ఇజ్రాయెల్ ఆక్రమణలోవున్న గోలన్ కొండల విషయంలో ఇజ్రాయెల్, సిరియాల మధ్య సినాయ్ విషయంలోవలె ఒక ఒప్పందం కుదర్చడానికి ప్రయత్నింపగలనని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింజర్ హామీ నిచ్చినట్టు తెలియజేశారు.

ఉన్నత స్థాయిలో అమెరికా హామీ

సిరియాపై ఇజ్రాయెల్ దాడి చేయబోదని అమెరికా ఉన్నత స్థాయిలో హామీ నిచ్చినట్టు కూడా ఫామీ చెప్పారు.

ఇజ్రాయెల్, ఈజిప్టు ఒప్పందాన్ని భగ్నం చేయడానికి సోవియెట్ యూనియన్, సిరియా, ఇరాక్, పాలస్తీనా విమోచన సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను ఈజిప్టు అసెంబ్లీ ఖండించింది.

రష్యాతో ఈజిప్టు సంబంధాలు

సోవియెట్ యూనియన్‌తో ఈజిప్టు సంబంధాలను గురించి విదేశాంగమంత్రి ఫామీ ప్రస్తావిస్తూ 1973 పశ్చిమాసియా యుద్ధంలో ఈజిప్టుకు సంభవించిన నష్టాలను భర్తీచేయడానికి రష్యా నిరాకరించడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నవని చెప్పాడు.

పశ్చిమాసియాలోని మూడు రంగాలలోను ఒకేసారి సేనల ఉపసంహరణ అసాధ్యమని ఫామీ స్పష్టంచేశారు.

నాగార్జున ఇంజనీరింగ్ కాలేజి

హైదరాబాద్ నుంచి తరలించరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15— హైదరాబాద్‌లోని నాగార్జున ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని ఇంతకు పూర్వం నిశ్చయించినట్టు నాగార్జునసాగర్ ఆనకట్ట స్థలం వద్దకు తరలించరు. ఆ కళాశాల హైదరాబాద్‌లోనే ఇక ముందూ కొనసాగుతుందని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు శ్రీ టి. ఆర్. దాస్ స్పష్టంగా ప్రకటించారు.

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నాగార్జున ఇంజనీరింగ్ కాలేజి పనిచేస్తున్నది.

నేటి ఉదయం ఆ కళాశాల ఆవరణలో జరిగిన లఘు పరిశ్రమలను గురించిన పునశ్చరణ సదస్సులో శ్రీ దాస్ ఈ సంగతి ప్రకటించాడు.

ఆ కళాశాలను హైదరాబాద్‌కు తరలించాలన్న నిర్ణయానికి స్వస్తి చెప్పినట్టు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని శ్రీ దాస్ చెప్పారు.

వీహాడు వరద బాధితుల సహాయానికి 1500 రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి శ్రీ దాస్ బహూకరించారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

గారిసన్ ఇంజనీర్, మడ్‌ఫోర్ట్, సికింద్రాబాదు—3 వారు దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు అర్హులైన కంట్రాక్టర్లనుండి ది 21—9—75 వరకు టెండరు ఫారములు డారీచేయుటకు ధరఖాస్తులకోరబడుచున్నారు. (a) AGE B/R (M) సర్ డివిజన్‌లో వీరియాడికల్ సర్వీసులు (b) సికింద్రాబాదు వద్దఉన్న బిల్డింగులకు ఎడిషన్స్ మరియు మార్పులు (c) MES వాహనములకు సికింద్రాబాదువద్ద గారేజీలు నిర్మించుట. ఎస్టిమేటు మొత్తం (a) రు. 2.25 లక్షలు (b) రు. 1.63 లక్షలు (c) రు. 1.50 లక్షలు. ఎర్నెస్టుమనీ డిపాజిట్లు (a) రు. 11,250 (b) రు. 8150, (c) రు. 7500 వివరములకు ది24-9-75 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp 683 (596)75

దక్షిణ మధ్య రైల్వే

సర్: ది 12-8-1975 బెల్లంపల్లి టెండరు నోటీసు నె. 2/75 కు సవరణ-స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం—లోకో రన్నింగ్ స్టాఫ్‌కొరకు టైపు-I 7 యూనిట్లు, టైపు-II 4 యూనిట్లు మరియు టైపు-III 3 యూనిట్లు (ఒక అంతస్తు).

పైన పేర్కొనబడిన పనికి సంబంధించి టెండరు ఫారములు తీసుకొనలేదిని ది. 30—9—1975 గం. 15-00 ల వరకు పొడిగించబడైనది. మరియు అదే రోజు గం. 15—30 లకు తెరవబడును.

టెండరుఫారములద్వారా ది 26-9-75 వరకు మరియు స్వయముగా ది 29-9-75 గం. 17-00 ల వరకు ఇవ్వబడును. ఇతర షరతులు పై టెండరు నోటీసులో పేర్కొనబడిన విధముగానే ఉండును.

డివిజినల్ ఇంజనీర్,
దర్లింగి/II/భాజీపీట.

PUB 261/75-76

వర్గీకృత ప్రకటనలు

కొబ్బరి మొక్కలు

3 సంవత్సరములలోకాయ పొట్టిదాటి కొబ్బరి మొక్కలు అమ్మకమునకు వున్నవి. వలయువారు S.A H. నర్సరీ ప్రొ॥ దా॥ A. అన్నపూర్ణయ్య దావదేవర పల్లి, దివితాలూకా కృ॥జి. పిన్ 521120

కావలెను

మా యొక్క కాటన్ కార్పెట్లు, బెడ్ షీట్లు మరియు ప్రసిద్ధి గాంచిన లర్ట్ నిట్స్‌కు కమీషన్ ఏజెంట్లు కావలెను. దిగువ అడ్రసుకు దరఖాస్తు చేయండి.

The Eagle Traders,
Bhavani P O. 638301

కావలెను

ఎ. బి. యం. జూనియర్ కాలేజి కావలి (నెల్లూరు జిల్లా)

ఇంగ్లీషు, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్సు, కెమిస్ట్రీ, జూ ఆలజీ సబ్జెక్టులలో జూనియరు లెక్చరర్లు కావలెను. కనీసం 50% మార్కులలో సెకండు క్లాసు సంపాదించిన అభ్యర్థులనుండి దరఖాస్తులు తేదీ 20—9—75 వరకు కోరబడుచున్నవి. దరఖాస్తుల కాపీ ఒకటి నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారికి పంపాలి.

కరస్పాండెంటు.

బీహార్‌లో వరద బాధితులకు 10 వేల ఇళ్ళు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

పాట్నా, సెప్టెంబర్ 15—రాష్ట్రంలో వరద బాధితులకు పునరావాసం కల్పించే నిమిత్తం బీహార్ ప్రభుత్వం సమగ్ర గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించినట్టు ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ మిశ్రా నిన్న ఇక్కడ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో ఇటీవలవరదల వల్ల ధ్వంసమైన 2.30 లక్షల ఇళ్ళకు గాను గృహనిర్మాణ పథకంక్రింద పది వేల ఇళ్ళు నిర్మించాలని నిశ్చయించినట్టు ఆయన చెప్పాడు.

ఈ పథకానికి జీవితభీమా సంస్థనుంచి తీసుకున్న 1.5 కోట్ల రూపాయలను వెచ్చిస్తారు.

నూతన ఆర్థిక పథకం అమలుకు అంకితం

శ్రీ వై. బి. చవాన్ విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబర్ 15— ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం అమలు జరపడానికి అంకితంకావలసిందిగా విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న దేశంలోని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

బి. ఎన్. టి. యు. సి. అనుబంధ కార్మికుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలులో కార్మిక సంఘాలు కేవలం ప్రభుత్వం పైననే ఆధారపడక, తామే చొరవ తీసుకోవాలని సూచించారు.

అవనిగడ్డ, సెప్టెంబరు 15— ఆంధ్రప్రదేశ్ వెలనాటి వైదిక అర్చకసంఘం అధ్యక్షులు, కృష్ణాజిల్లా అవనిగడ్డ శ్రీ రాజశేఖరస్వామి ప్రధాన అర్చకస్వామి శ్రీ ఘంటసాల దుర్గాప్రసాదరావు తమ 64వ ఏట ఇటీవల కాలధర్మం చెందారు.

శ్రీ దుర్గాప్రసాదరావు కుర్యా, అయిదుగురు కుమారులు, అయిదుగురు కుమార్తెలు వున్నారు.

నాణ్యమైనవస్తువుల ఉత్పత్తికి లఘుపరిశ్రమల ఆధునికీకరణ

హైదరాబాద్ గోష్ఠిలో కేంద్రమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15— తగిన వ్యవధిలో నాణ్యమైన వస్తువుల సముత్పత్తిచేయడం ద్వారా విస్తృతమైన, ఆధునిక దేశీయమార్కెట్ పోటీని తట్టుకోవడానికి లఘు పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ నేడు కోరారు.

ఎంపికచేసిన 10 లఘు పరిశ్రమల ఆధునికీకరణ అమలుకు దక్షిణాది ప్రాంతంలోని అభివృద్ధి సంస్థల నిబ్బంది కోసం ఏర్పాటుచేసిన పునశ్చరణ గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ఆర్థిక పురోగతికి ఎగుమతి దేశాల పద్ధతులను మన దేశంలో అనుసరించడాలనీ, మన వనరులకు పరిమితులున్నాయని శ్రీ శర్మ హెచ్చరించారు.

ప్రస్తుత పరిశ్రమలను పటిష్ఠంచేయడానికి, వాటికి మద్దతు యివ్వడానికి ప్రభుత్వం పెక్కు కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు. ఆధునికీకరణ అందులో ముఖ్యమైనదని ఆయన చెప్పాడు. లఘు పరిశ్రమ అభివృద్ధిచెందాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తంచేస్తూనే, అయితే, విని యోగదారులను సంతృప్తిపరచగల అవి పెరగకూడదని శ్రీ శర్మ అన్నారు. ఆర్థిక విధానంలోని ఇతరరంగాలమాదిరిగానే లఘు పరిశ్రమల రంగం కూడా క్రమ శిక్షణను లోబడి వుండాలన్నారు.

విదేశీ చూరక ద్రవ్యం సంపాదనను లఘు పరిశ్రమలు చెప్పుకోతగినంతగా రోడ్పడాలని ఆయన కోరారు. అయితే ప్రణాళికాంతానికి మొత్తం ఎగుమతులలో ఈ రంగం ఎగుమతులు ప్రస్తుతం వున్న 16 శాతం నుంచి 30 శాతానికి పెరిగాలన్నారు.

లఘు పరిశ్రమల ఆధునీకరణకు తగిన నిధులను అదీ ఎంపిక ప్రాతిపదికపై కల్పిస్తామని కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు హామీ యిచ్చారు.

రాష్ట్రంలో లఘు పరిశ్రమల అభివృద్ధి

రాష్ట్ర లఘు పరిశ్రమ త్వరితగతిని పెద్దఎత్తున అభివృద్ధిచెందినట్టు చెప్పారు. దాని నాణ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభుత్వ సహకారం పుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ బసిరెడ్డి సూచన

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి మాట్లాడుతూ, లఘు పరిశ్రమల ఉపాధికల్పన ప్రాతిపదికగా పుండాలని సూచించారు. చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం రోడ్పాటు యిస్తుందని ఆయన చెప్పారు. సమర్థమైన ఆధునికీకరణ కార్యక్రమాన్ని సూచించవలసిందని ఆయన కోరారు.

లఘు పరిశ్రమల శాఖ అడిషనల్ సెక్రటరీ అభివృద్ధి కమిషనర్ శ్రీ ఎస్. జె. కాపుర్ మాట్లాడుతూ, లఘు పరిశ్రమల రంగం పురోగతి బాగానే ఉన్నప్పటికి, ఆ రంగం మామూలుగా అభివృద్ధి సంతృప్తిగా లేదని గుర్తుచేశారు. అధిక పెట్టుబడి, ఉత్పత్తిశక్తి తక్కువ ఉపయోగించడం, ఉత్పత్తులు నాణ్యంగా లేకపోవడం, పాతయంత్రాలు, పరికరాలు వాడటం, పాతబడిన యాజమాన్యపు పద్ధతులు అనుసరించడం, అవసరమైన మేరకు ప్రోత్సాహకాలు లేకపోవడం వంటివి లఘుపరిశ్రమలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలలో కొన్నిఅని ఆయన చెప్పారు.

లఘు పరిశ్రమల పోటీ శక్తిని అభివృద్ధిచేయడానికి ఆధునికీకరణ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, అందువల్ల విదేశీ మార్కెట్లలో పోటీకి నిలబడగలడానికి వీలుగా ఖర్చులు తగ్గుతాయని శ్రీ కాపుర్ చెప్పారు.

ప్రారంభంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ రాష్ట్రంలో లఘు పరిశ్రమ పురోగతి గురించి, వాటు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు.

శ్రీ జి. రామన్ వందనసమర్పణ చేశారు.

ఇండియానుంచి రబ్బరు కొనుగోలుకు సోవియెట్ యూనియన్ అంగీకరించినట్టు కేంద్రమంత్రి శ్రీ ఎ. సి. ఆర్థి 15వ తేదీన కొట్టాయంలో చెప్పారు.

ప్రకాశం జిల్లా చీరాలవద్ద రాపూరిపాలెం స్ట్రెయిట్‌కట్ వంతెనకు భారీ నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ జె. ఎ. ముర్రే ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

'ప్రస్తుత సమాజం మౌలిక వ్యవస్థలో మార్పులు రావాలి'

పశ్చిమబెంగాల్ముఖ్యమంత్రి శ్రీరాయ్ ఉద్ఘాటన

బొంబాయి, సెప్టెంబర్ 15— దేశంలోని సమాజ మౌలిక స్వరూపాన్ని మార్పు చేయని పక్షంలో ఊహకు అందని విప్లవం రాగలదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ నిన్న ఇక్కడ హెచ్చరించాడు.

రెండు రోజులపాటు జరిగిన మహారాష్ట్ర న్యాయవాదుల సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాయ్ సమాజంలో పెద్దఎత్తున, సంచలనాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయని, ప్రధాని వాంఛిస్తున్న సమాజ పరివర్తనాన్ని మనం తీసుకొని రాగోరినట్టయితే, గట్టి కృషితో ఇప్పుడే ఆ పనికి పూనుకోవాలని శ్రీ రాయ్ ఉద్బోధించారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ రాయ్ కీర్తిశేషులు శ్రీ మోహన్ కుమార మంగళంను జోహార్లు అర్పిస్తూ, ఈ సమయంలో ఆయన లేకుండాపోవడం దురదృష్టకరమని అన్నారు. "ఆయన జీవించి వున్నట్టయితే మనకు మంచి నాయకత్వాన్ని ప్రసాదించి వుండేవారు. నేడు ఆయన లేకపోవడం నాకు చాల బాధ కలిగిస్తున్నది" అని శ్రీ రాయ్ కంపిత స్వరంతో అన్నారు.

సాంఘిక, ఆర్థిక రంగాలలో సామాజిక పరివర్తనాన్ని ఇండియా విశ్వసిస్తున్నదని ఆయన చెప్పారు.

సహజ హక్కులు, పౌర హక్కుల సమ్మేళనమే ప్రాథమిక హక్కులని ఆయన చెప్పారు. సహజ హక్కుల విషయంలో కూడా దేశాల మధ్య ఏకాభిప్రాయం లేదని. కొన్ని దేశాలలో మరణశిక్ష రద్దుచేయగా, మరికొన్ని దేశాలలో ఈ శిక్ష వాడుకలో వున్నదని, ఆ విధంగా కొన్ని దేశాలు సహజ హక్కులను పూర్తిగా అంగీకరిస్తుండగా, మరికొన్ని దేశాలు కొన్నిమినహాయింపులలో అంగీకరిస్తున్నాయని శ్రీ రాయ్ చెప్పారు.

సమాజానికి మార్పు సహజ లక్షణమని, కుటుంబంలోని మిగిలిన సభ్యులతోపాటు వితంతువుకుకూడా ఆస్తిలో భాగం లభిస్తున్నదని ఆయన చెప్పారు.

పౌరహక్కులు మార్పుచెందిన రీతిగానే ప్రాథమిక హక్కులుకూడా మార్పు చెందగలవని ఆయన అన్నారు.

"భవిష్యత్తులో ఏనిచేయడానికి, విద్య నార్జించడానికి, ఉద్యోగం పొందడానికి, తగిన గృహం, భోజన సౌకర్యాలు పొందడానికి మనకు హక్కులు వుంటాయి. అయితే, పేదల కొరతవల్ల మనం ప్రజలకు ఈ హక్కులను ఇవ్వలేకపోతున్నాము" అని రాయ్ అన్నారు.

ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమంలో సహకరించవలసిందని ఆయన న్యాయవాదులను విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా ప్రారంభించిన ఈ సమావేశాన్ని న్యాయసహాయానికి ఏర్పరచిన లీగల్ ఎయిడ్ కమిటీ మహారాష్ట్ర శాఖ అఖిల భారత న్యాయవాదుల సదస్సు, బొంబాయి శాఖ, ప్రజాస్వామ్య న్యాయవాదుల సంఘం సంయుక్తంగా ఏర్పాటుచేశాయి.

ప్రాథమిక హక్కులనుంచి ఆస్తిహక్కు తొలగింపు

న్యాయవాదుల సభ తీర్మానం

ప్రాథమిక హక్కుల జాబితా నుంచి ఆస్తి హక్కును తొలగించాలని మహారాష్ట్ర న్యాయవాదుల సదస్సు తీర్మానించింది.

పేదవారికి న్యాయసహాయం కల్పనకై ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ అడ్‌హాక్ కమిటీలో బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎన్. ఎల్. అభయంకర్, బొంబాయి బార్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ డి. డి. చౌధురి, మహారాష్ట్ర అడ్వొకేటు జనరల్ శ్రీరామారావ్ అదిక్, ప్రముఖ న్యాయవాదులు శ్రీ కె. కె. సింఘ్వీ, శ్రీ ప్రభాకర్ హెగ్డె వున్నారు.

రికాకు నష్టం యకమైన ఇండో-చైనా

కిసింజర్ వ్యాఖ్య

వాషింగ్టన్, సెప్టెంబరు 15— ఇండో-చైనా అమెరికాకు నష్టం తెచ్చిపెడుతున్నట్టు లా నెన్నుడూ భావిస్తూనే వున్నానని అమెరికా విదేశ వ్యవహారాల మంత్రి కిసింజర్ అన్నారు.

నిక్సన్ ప్రభుత్వంలో ఇండో-చైనా విధానాన్ని రూపొందించిన ప్రధాన వ్యక్తి కిసింజర్.

ఆయన నిన్న రాత్రి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇలాఅన్నారు.

"మనంచేసే పనులవల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో ముందుగా వూహించుకోకపోవడం కూడా కొంత వరకు కారణమే. అందువల్లనే ఇండో-చైనా అమెరికాకు నష్టం తెచ్చిపెడుతున్నదని భావిస్తున్నాను.

11 రాష్ట్రాలచే ఋణ సేకరణ ముగింపు

బొంబాయి, సెప్టెంబరు 15—పదకొండు రాష్ట్రాలు ప్రారంభించిన ఋణాల సేకరణ నేటి మధ్యాహ్నం 12-30 గంటలలో పూర్తిఅయింది.

85 కోట్ల 75 లక్షల మేరకు 11 రాష్ట్రాలు ప్రజలనుంచి ఋణాలు సేకరించాలనిలక్ష్యంగా పెట్టుకొన్నాయి. లక్ష్యం మేరకు ఋణ సేకరణ పూర్తిఅయిందని రిజర్వు బ్యాంకి ప్రకటించింది.

పదకొండు రాష్ట్రాలు పది సంవత్సరాల గడువుపై ఆరు శాతం వడ్డీపై ఋణాలు సేకరించాయి.

ఆంధ్రప్రదేశ్ 21 కోట్ల 75 లక్షల మేరకు ఋణం సేకరించింది.

పిల్లలలో ఏడుపు తెచ్చే చేటు

చికాగో, సెప్టెంబర్ 15— పిల్లలు విడవకుండా ఏడుస్తుంటే చిరాకు కలుగుతుంది. అయితే, ఈ ఏడుపు ఆ పిల్లల ఆరోగ్యానికి కూడా హేతువు అవుతుందని డాక్టరు రాబర్ట్ బ్రూతిల్ పేర్కొంటున్నారు.

పెద్దగా అరవడం, బిగ్గరగా మాట్లాడడం, అదేపనిగా ఏడవడం వల్ల పిల్లల కంఠనాళంపై కణుతులు ఏర్పడతాయని ఆయన ఒక నివేదికలో పేర్కొన్నారు. వీటివల్ల గొంతు బొంగురు పోవడం, ధ్వని వికారంగావుండడం జరుగుతుంది.

కడప రైల్వే బ్రిడ్జిపై డాక్టర్ శవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబరు 15— ఇటీవల తిరుపతిలో మరొక ఎం. బి. బి. ఎస్. డాక్టరును వివాహం చేసుకొన్న స్థానిక డాక్టర్ సి. కృష్ణమూర్తి (28 సంవత్సరాలు) మొన్న రాత్రి ఇక్కడి బుగ్గనదిపై వున్న రైల్వే బ్రిడ్జిపై మృతిచెందివున్నట్టు కనుగొన్నారు. డాక్టర్ కృష్ణమూర్తి భౌతిక కాయంపై గుద్దు రైలు వెళ్ళినకారణాన అతని శరీరంనుంచి తల తెగిపోవడమేకాక శరీరం చిన్నాభిన్నమైనది. దీనివల్ల అతనిని గుర్తుపట్టడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది.

మృతుని శరీరంపై వున్న బ్లాక్‌సుబట్టి అతను డాక్టర్ కృష్ణమూర్తి అని నిర్ధారణ అయినది.

రైల్వే పోలీసులు శవ పంచాయతీ జరిపి ఆకస్మిక సంఘటనగా కేసును రిజిష్టరు చేశారు. ఈ కేసు గురించి దర్యాప్తు జరుగుతున్నది.

మృతుడు డాక్టర్ కృష్ణమూర్తి 13 వ తేదీ రాత్రి తొమ్మిది గంటల సమయంలో రైల్వే బ్రిడ్జి సమీపాన నిలబడి వుండడాన్ని ఒక రైల్వే ఉద్యోగి చూచి రాత్రి సమయంలో బ్రిడ్జి సమీపాన ఎందుకు నిలబడివున్నట్టు అని అతనిని ప్రశ్నించగా అందుకు అతను జవాబు చెప్పనట్టు తెలియవచ్చింది.

కేరళలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుని మృతి

త్రివేంద్రం, సెప్టెంబరు 15—ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కార్తికేయన్‌మురి స్థానిక మెడికల్ కాలేజి ఆస్పత్రిలో నేటి ఉదయం మరణించారు. ఆయన వయస్సు 63 సంవత్సరాలు.

'జనసంఘం, అనుబంధ సంస్థలను నిషేధించాలి'

ఆగ్రాలో ఫాసిస్టు వ్యతిరేక సదస్సు తీర్మానం

ఆగ్రా, సెప్టెంబర్ 15— జనసంఘం తదితర అనుబంధ సంస్థలను నిషేధించి, మతవాద సంస్థల ఆస్తులను స్వాధీనంచేసుకోవాలనికోరుతూ తీర్మానించిన అనంతరం ఫిరోజాబాద్‌లోజరుగుతున్న ఉత్తరప్రదేశ్ పశ్చిమప్రాంతం ఫాసిస్టు వ్యతిరేక సదస్సు నిన్న ముగిసింది.

ఆర్. ఎస్. ఎస్, జమ్మాత్-ఇ-ఇస్లాం సంస్థలపై విధించిన నిషేధం హర్షదాయకమైనదని, అయితే దేశంలో సమైక్యతను, స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నిమిత్తం జనసంఘం, విద్యార్థి పరిషత్, విశ్వహిందూ పరిషత్, భారతీయ మజ్దూర్ సంఘ్, వివేకానందసొసైటీలతోసహా ఇతర అనుబంధ సంస్థలను నిషేధించాలని ఈ సదస్సు తీర్మానించింది.

ఈ సంస్థల నిధులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ సంస్థలకు చెందిన ప్రముఖ కార్యకర్తలను అరెస్టు చేయాలని ఆ తీర్మానంలో కోరడం జరిగింది.

జమ్మాత్—ఇ—ఇస్లాం సంస్థ నిర్వహించే శత మందిరాలు, పాఠశాలలలో సిలబస్‌ను, ఉపాధ్యాయులను మార్చాలని కూడా ఈ సదస్సు మరొక తీర్మానంలో కోరింది.

విద్యాసంస్థలలో మతవాద శక్తులను ఏరివేసి, మతవాద సంస్థలను వశపరచుకొనాలని ఈ సదస్సు కోరింది. పౌర మండలులు మతవాద ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నందున వాటిని పునర్వ్యవస్థీకరించాలని కూడా ఈ సదస్సు మరొక తీర్మానంలో కోరింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 సూత్రాల నూతన ఆర్థిక కార్యక్రమానికి ఈ సదస్సు పూర్తి పద్ధతుల తెలియచేసి అత్యయిక పరిస్థితి ప్రకటన పట్ల హర్షం వెలిబుచ్చింది. అయితే ఈ పథకాన్ని మరింత ప్రయోజనకరంగా తయారు చేసేందుకు దున్నేవాడికే భూమిని స్వాధీనం చేసి ఆర్థిక సహాయం అందచేయాలని కూడా ఈ సదస్సు కోరింది.

వ్యవసాయదారులకుసహకారసంస్థలు ఏర్పరచి, వ్యవసాయ కూలీలకు, గృహపరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కార్మిక చట్టాలను మెరుగుపరచి అమలు చేయాలని ఈ సదస్సు కోరింది. నిత్యావసర వస్తువుల పంపిణీని క్రమబద్ధం చేయాలని, ఆర్థిక నేరాలు చేసినవారిని కఠినంగా శిక్షించాలని ఈ సదస్సు కోరింది.

రాష్ట్రంలోని 18జిల్లాలనుంచి సుమారు 200 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

మత్స్య పరిశ్రమలో ఆరు లక్షలకు పైగా కార్మికులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15—అయిదు సంవత్సరాల కొకసారి రాష్ట్రంలోని పశుసంపదను గురించి, కోళ్ళపరిశ్రమను గురించి సేకరించే వివరాలతోపాటు చేపల పరిశ్రమను గురించి కూడా సేకరించిన వివరాల ప్రకారం 1972 నాటికి మన రాష్ట్రంలో 6 37,580 మంది జాలర్లు వున్నారు. వారిలో 65,086 మంది పూర్తిగా చేపలు పట్టే వృత్తిలో వున్నారు. 75,464 మంది రోజుకొంత సేపు ఈ వృత్తిచేస్తున్నారు. 68,686 మంది చేపల విక్రయంలో పని చేస్తున్నారు. 44805 మంది పలు మరమ్మతు పనులు చేస్తున్నారు. చేపలను శుభ్రం చేసే పని 13,265 మంది చేస్తున్నారని ప్రభుత్వం ప్రకటించిన వివరాలలో వున్నది.

మొత్తం మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో పాలు ఇచ్చే ఆవులు 13, 87, 964, పట్టిపోయిన ఆవులు 18,84,530, ఈనే ఆవులు 38,22,159, పనులకు మాత్రమే ఉపయోగపడే ఆవులు 2,39, 731, ఒక ఏడాది వయస్సులోపు దూడలు 14,72,614, ఒకటి మొదలు మూడు సంవత్సరాల లోపు వయస్సు దూడలు 13,12, 221 ఉన్నాయి. మగ,ఆడ కలిపి మొత్తం 1,25,07,434 ఉన్నాయి.

పాలకోసం పెంచే బర్రెలు 18,20, 660, ఎండిపోయిన బర్రెలు 12, 25, 251 ఉన్నాయి. 13, 40, 536 దున్నలు, ఈనే బర్రెలు 34, 16, 226, ఎనుబోతులు 35,01,033, చిన్న దూడలు 13,59,052 ఉన్నాయి.

ఈ వివరాల సేకరణ జరిగిన సంవత్సరాలలో రాష్ట్రంలో 35,10,190 కొయ్య నాగళ్ళు రాష్ట్రంలో వాడుకలో వున్నాయి. చేలను చదునుచేసే 8,27,807, విత్తనాలు వల్లే 35,891 ఎరికరాలు వాడుకలో వున్నాయి. పశువులు లాగే 14,29,392 బండ్లు, చెరకురసం తీసే విద్యుత్ యంత్రాలు 7,030, ఎద్ద సహాయంతో చెరకురసం తీసే 38,556, క్రిమి సంహారక రసాయనాలను వల్లే, చేతోపని చేసే స్ప్రేయర్లు 42,783, ఇంజన్ల సహాయంతో పనిచేసే 2,258 స్ప్రేయర్లు, ట్రాక్టర్లతో పనిచేసే 401 స్ప్రేయర్లు వాడుకలో వున్నాయి.

5 హార్సుపవర్ ఇంజన్‌లు 5,139, 6 నుంచి 10 హార్సుపవర్ ఆయిల్ ఇంజన్‌లు 21,677 వ్యవసాయ పనులకు ఉపయోగించారు. ఇరిగేషన్ పనులకు 1,45,393 ఎలక్ట్రికల్ పంపుసెట్లను ఉపయోగించారు.

కాందిశీకుల పునరావాస కల్పన కార్యక్రమం త్వరలో పూర్తి

కేంద్రమంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 — మాజీ తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు పునరావాసం కల్పించడం పూర్తికావస్తున్నదని కేంద్ర సహాయ, పునరావాస శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ తెలియజేశారు.

నిన్న జరిగిన తమ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘ సమావేశంలో మంత్రి ఈ విషయం తెలియజేశారు. మిగిలిన కొద్దిపాల కుటుంబాలకు త్వరలోనే పునరావాసం కల్పించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం అమలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకించి మధ్యప్రదేశ్, ఒరిస్సాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు.

మాజీ తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన 18 వేల కాందిశీక కుటుంబాలలో 15 వేల కుటుంబాలకు వ్యవసాయ కాలనీలలోను, మూడువేల కుటుంబాలకు చిన్న తరహా వ్యాపారం, ఇతర వృత్తులలో పునరావాసం కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో కొత్త పథకాల క్రింద వ్యవసాయ కుటుంబాలను స్థిరీకరించడానికి తగిన భూమి సంపాదించడంలో ఎదురౌతున్న ఇబ్బందులను శ్రీ ఖాడిల్కర్ గుర్తుచేశారు. ఆ సమస్యలు త్వరగా పరిష్కారం కావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు లోతైనదిగాయన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు.

ఇంతవరకు ఒక కోటిమంది కాందిశీకులకు పునరావాసం కల్పించడం జరిగిందని మ

నెల్లూరు, ప్రకాశంజిల్లాలలో పరిశ్రమల అభివృద్ధికి సబ్సిడీ

ప్రభుత్వం యోచిస్తున్నట్టు గూడూరు సభలో మంత్రి శ్రీ బసిరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, సెప్టెంబరు 15—గూడూరు ప్రాంతంలో ప్రధాన మైకా పరిశ్రమ వున్న దృష్ట్యా, పింగాణీ, గాజు పరిశ్రమలను విస్తారంగా ఖనిజాలు లభ్యమయ్యే దృష్ట్యా, ఆ ప్రాంతంలో మధ్యతరహా పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమల పెరుగుదలకు ఎక్కువ అవకాశాలు వున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ వి. బసిరెడ్డి చెప్పారు.

నెల్లూరు జిల్లా గూడూరులో పారిశ్రామిక వాటికకు గత సమ్వత్సరం శంకుస్థాపన చేసిన తరువాత మంత్రి ఈ విషయం చెప్పారు. రాష్ట్రంలో ఇది 54వ పారిశ్రామిక వాటిక. అభివృద్ధి సంస్థ అధ్వర్యాన ఈ వాటిక ఏర్పాటుచేస్తున్నారు.

పరిశ్రమలను ప్రోత్సహించడానికి నెల్లూరు జిల్లాను 15 శాతం సబ్సిడీ పథకంలో చేర్చాలని కోరిన కోర్కెను ప్రస్తావించి, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయడం జరిగిందని, ప్రత్యామ్నాయంగా నెల్లూరు, ప్రకాశంజిల్లాలలో పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడానికి సబ్సిడీ కల్పించేవిషయం రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ బసిరెడ్డి చెప్పారు.

తమ మిగులు ధనాన్ని పరిశ్రమలలో పెట్టుబడి పెట్టవలసిందని, అందువల్ల వారికి భద్రతచేకూరడమే కాక, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదపడుతుందని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తోడ్పడుతుందని సంపన్నవర్గాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆ ఉత్సవ సభకు అధ్యక్షతవహించిన జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు మాట్లాడుతూ, పరిశ్రమం ఏర్పాటుకు పొరుగు రాష్ట్రానికి వెడుతున్న పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడానికి నెల్లూరు జిల్లాలో సబ్సిడీవంటి ప్రోత్సాహకాలు కల్పించవలసిన అవసరంవుందని పొక్కిచెప్పారు.

నెల్లూరులో ఆటోనగర్

నెల్లూరు పట్టణంలో రద్దీని తగ్గించడానికి, పట్టణ ప్రాంతం వెలువల ఆటోనగరు ఏర్పాటుచేయవచ్చునన్నారు. కలప ప్రాతిపదికగల పరిశ్రమలుకూడా అభివృద్ధిచేయవచ్చునన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక సంస్థల ప్రాథమిక ఏర్పాట్లుచేసే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. వి. రామారావు ముఖ్యఅతిథికి స్వాగతంచెబుతూ, పారిశ్రామిక వాటికలు జయప్రదం కావడం ప్రధానంగా స్థానిక నాయకత్వంపై ఆధారపడివున్నదని చెప్పారు. గూడూరు పారిశ్రామిక వాటికను 20-48 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్నారు. 38 ప్లాటులు పూర్తయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, సోడాసిసాలు, ఎర్ర ఇటికలు, ఎనామెల్ గొట్టాలువంటి పరిశ్రమలు ప్రారంభించడానికి చాల అవకాశాలు వున్నాయని ఆయన చెప్పారు. పరిశ్రమల స్థాపనకు ఇంతవరకు 20 మంది పారిశ్రామిక వేత్తలకు అనుమతి యిచ్చారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి సూచన

శాసనసభ్యుడు శ్రీ ఎస్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరుజిల్లాను పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతం జాబితాలో చేర్చాలని కోరారు. 15 శాతం సబ్సిడీ యివ్వాలన్నారు. నెల్లూరుజిల్లాలో తెల్ల సిమెంటు, బట్టలసోడా పరిశ్రమలు త్వరితంగా ప్రారంభించాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. జనార్దన రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరుజిల్లాలో పెద్ద పరిశ్రమలను ఏర్పాటుచేయాలని కోరారు. పారిశ్రామిక వాటికల ఏర్పాటుకాక రాష్ట్రంలో పెద్దపరిశ్రమల ఏర్పాటుకు కృషిచేయాలని ఆయన సూచించారు.

గూడూరుసమితి అధ్యక్షుడు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి కూడా సభలో ప్రసంగించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ. వి. రామచంద్ర వందనసమర్పణచేశారు.

కార్మికుల విజ్ఞప్తి

మంత్రి శ్రీ బసిరెడ్డి ప్రభుత్వ గ్లాస్ ఫ్యాక్టరీని, పింగాణీ ఫ్యాక్టరీని సందర్శించారు.

ఫ్యాక్టరీ కార్మికుల నాయకులు కె. వి. సుబ్బయ్య, శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ బి. రఘురామయ్య మంత్రిని కలుసుకుని తమ వేతనాలు సవరించాలని, పని పరిస్థితులు మెరుగుపరచాలని కోరారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఈ విషయం చర్చిస్తామని మంత్రి హామీ యిచ్చారు. కార్మికులు యిష్టపడితే గ్లాస్ ఫ్యాక్టరీని లఘు పరిశ్రమల సంస్థకు ప్రభుత్వం అప్పగిస్తుందని మంత్రి చెప్పారు.

గ్లాస్ పరిశ్రమ అభివృద్ధి అధికారి శ్రీ బి. కళ్యాణయ్య స్వాగతం చెప్పారు. పింగాణీ ఫ్యాక్టరీ వద్ద ఆఫీసర్ శ్రీ ఎం. కృష్ణారావు స్వాగతంచెప్పారు. ఆ రెండు పరిశ్రమలలోని వివిధ విభాగాలను మంత్రి సందర్శించారు.

'రోటరీ పురం'

అనంతపురం సమీప గ్రామానికి కొత్తపేరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, సెప్టెంబరు 15—ఇక్కడకు ఏడు మైళ్లలోవున్న "బోదిగానిదొడ్డి' అనే గ్రామాన్ని స్థానిక రోటరీ క్లబ్బు వారు దత్తతస్వీకారం చేసినట్టు ప్రకటించారు.

ఈ గ్రామం పేరును 'రోటరీపురం'గా మార్చడానికి గ్రామ ప్రజలు నిర్ణయించారు.

గ్రామ విద్యుదీకరణ ఉత్సవాన్ని ఇటీవలే అక్కడ జరిపారు. రోటరీ క్లబ్బు అధ్యక్షుడు డాక్టరు రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు. కార్యదర్శి డాక్టరు కామ్మోజీరరావు విద్యుద్శక్తి శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ బి.ఎస్. మూర్తిని, డివిజనల్ ఇంజనీరు శ్రీ వరదన్ మొదలయిన వారిని పరిచయం చేశారు.

శ్రీ ఎస్. రామారావు రోటరీక్లబ్బు వారి సేవాధర్మాన్ని ప్రశంసించారు. శ్రీ మునుస్వామి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలను తెలియచేశారు. శ్రీ మునిరెడ్డి వందన సమర్పణం చేశారు.

డైరెక్టరుకు వీడ్కోలు

అనంతపురం, సెప్టెంబరు 15—స్థానిక భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్ల బోర్డును ఇటీవల రద్దుచేసి స్పెషల్ ఆఫీసరును నియమించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది డైరెక్టర్లకు వీడ్కోలు సభ జరిపారు. సభకు సెంట్రల్ బ్యాంక్ మార్టిగేజ్ బ్యాంకు మాజీ డైరెక్టరు శ్రీ కె. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

అయిదున్నర సంవత్సరాల కాలం పదవిలో వుండి అనేక మంది రైతులకు సేవచేసిన డైరెక్టర్లకు, అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డికి అభినందనలను తెలిపారు.

కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ పి. వి. చౌదరి శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి శ్రీ రెడ్డి గుణగణాలను పొగడారు.

మాజీ మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ జ్వాలనయ్య, శ్రీ ఎస్. రామారావు, శ్రీ సుబ్బరాజు, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ వై. పుల్లారెడ్డి, డైరెక్టరు శ్రీ కనికి రెడ్డి, సబ్ రిజిస్ట్రారు శ్రీ శంకరయ్య శ్రీ రెడ్డి పట్టుదల, సేవానిరతిని ప్రశంసించారు.

అకౌంటెంట్ శ్రీ పి. నాగిరెడ్డి సన్మాన పత్రాన్ని చదివారు. మేనేజరు శ్రీ ఎస్. శ్రీనివాసరావు తొలుతస్వాగతం పలికారు.

సభలో స్పెషల్ ఆఫీసరు శ్రీ మూరుతి ప్రసాద్ పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ శ్రీ కె. లక్ష్మీనారాయణ వందన సమర్పణం చేశారు.

కల్లు దుకాణాల పాటలవల్ల 1.92కోట్ల ఆదాయం

ఖమ్మం జిల్లాలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, సెప్టెంబరు 15— ఖమ్మం జిల్లాలోని 623 కల్లు దుకాణాలకు 1975-76 సంవత్సరానికి ఇటీవల జరిగిన వేలం పాటల వల్ల 1,92,41,700 రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఖమ్మం ఎక్సైజుశాఖ సూపరింటెండెంట్ శ్రీ సూకల రవీంద్ర రెడ్డి ఇటీవల విలేకరులకు తెలియజేశారు. 1974-75 సంవత్సరానికి ఈ దుకాణాలు. వేలంపాటవల్ల 76,03900 రూపాయలు వచ్చినట్టు ఆయన తెలియజేశారు.

వైరానదిలో బాలిక మృతి

మధిర సమీపంలోని కలకోట కు చెందిన 13 సంవత్సరాల బాలిక వైరా నది దాటుతూ ఇటీవల వరద నీటిలో కొట్టుకుపోయినట్టు తెలుస్తున్నది. ఇతర విద్యార్థినులతో కలసి సారపురం వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తున్నది. బాలిక శవం దొరకలేదు.

ఉచిత వైద్యం

విజయవాడ, సెప్టెంబరు 15—కళ్ళజబ్బు వచ్చినవారికి కడచిన పక్షంరోజులుగా హోమియోక్లబ్బు తరపున నళినీపద్మజా హోమియో స్టోర్సులో క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు వి. శ్రీనివాసన్ పర్యవేక్షణలో సుమారు మూడు వందల మందికి ఉచితంగా మందులు ఇస్తున్నట్టు కార్యదర్శి శ్రీ జి. లక్ష్మయ్య తెలియచేశారు.

రైతులచే లైబ్రరీకి భవనం నిర్మాణం

మునగాలలో డైరెక్టరుచేత ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూర్‌నగర్, సెప్టెంబరు 15—పరస్పర అవగాహన, సహకారమే గ్రామాభివృద్ధికి ముఖ్యమని నల్లగొండ జిల్లా మునగాలలో సుమారు 20వేల రూపాయల వ్యయంతో నవభారత సహకార లిఫ్ట్ ఇరిగేషన్ వారు నిర్మించిన శాఖా గ్రంథాలయ నూతన భవనానికి ఇటీవల ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర పౌర గ్రంథాలయాల డైరెక్టరు శ్రీ శాంసన్ రామకృష్ణయ్య అభిభాషించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కె. వి. రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ హుజూర్‌నగర్ తాలూకాలోవున్న నాలుగు శాఖా గ్రంథాలయాలకు శాశ్వత భవనాలను సమకూర్చిన స్థానిక పెద్దలను అభినందించారు.

తొలుత లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు శ్రీ కాంతారెడ్డి స్వాగతం పలికారు. సభలో శ్రీ అప్పిమిల్లి పూర్ణచంద్రరావు, ఎం.ఎల్.ఎ.శ్రీ జితేంద్రరెడ్డి, శ్రీ అంజనా రెడ్డి ప్రసంగించారు.

శ్రీ చలంపల్లి రఘునాథం వందన సమర్పణం చేశారు.

కోదాడలో మహిళలకు సంచార గ్రంథాలయం

ప్రత్యేకంగా స్త్రీల సౌకర్యార్థం కోదాడలో సంచార గ్రంథాలయాన్ని శ్రీమతి పద్మా శాంసన్ రామకృష్ణయ్య ఇటీవల ప్రారంభించారు.

సభకు శాసనసభ్యులు శ్రీ కె. జితేంద్రరెడ్డి అధ్యక్షత వహిస్తూ, సంచార గ్రంథాలయాలను ప్రతి తాలూకాలో ఏర్పాటుచేసి రాష్ట్రంలో అగ్రగామిగా వున్న నల్లగొండజిల్లా గ్రంథాలయ సంస్థను అభినందించారు.

సభలో సర్వశ్రీ వెలిశాల అనంతరామయ్య, నారపరెడ్డి, చింతలపూడి రాములు, శ్రీమతి సావిత్రమ్మ, పుల్లారెడ్డి, బి.డి.ఓ రామిరెడ్డి ప్రసంగించారు.

తొలుత సంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. రెడ్డి స్వాగతం పలికారు. చివరిలో స్థానిక ఐ. ఎస్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందం వందన సమర్పణం చేశారు.

చిలుకూరు

చిలుకూరు శాఖా గ్రంథాలయాన్ని డైరెక్టరు పరిశీలించారు. ప్రముఖ నాయకులు శ్రీ బొడ్డా నరసయ్య నాయకత్వాన స్థానిక పెద్దలు డైరెక్టరుకు వినత పత్రాన్ని సమర్పించారు. శ్రీ సంక్రాంతి రామయ్య కృతజ్ఞతలను తెలిపారు.

తొలుత జిల్లా పర్యటనకు వచ్చిన డైరెక్టరు బృందానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. రెడ్డి, సభ్యులు శ్రీ నారపరెడ్డి, శ్రీ చింతలపూడి శ్రీరాములు, గ్రంథాలయ కార్యకర్తలు శ్రీ ఆర్. కృష్ణారెడ్డి, శ్రీ కొత్త వేంకటేశ్వర్లు ప్రభృతులు హుజూర్‌నగర్‌లో స్వాగతం పలికారు.

పల్లెలు-బస్తీలు

పర్లాకిమిడి

ఇటీవల బరిస్పాకు చెందిన పర్లాకిమిడిలో వ్యభిచార గృహాలమీద దాడిచేసి పదహారు మందిని నిర్బంధంలోకి తీసికున్నారు. వారిలో కొందరు ప్రభుత్వోద్యోగులు కూడా వున్నట్టు తెలియవచ్చినది. వ్యభిచార గృహాలను పట్టణం మధ్యలో బహిరంగంగా నిర్భయంగా నడుపుతున్నారు.

సంద్యాల

స్థానిక రోటరీక్లబ్‌వారు కాన్వెంట్ స్కూల్‌లో శ్రీ గాడ్ మిమిక్రీని ఇటీవల ఏర్పాటుచేశారు. ఆర్.డి.ఓ. శ్రీ ఎస్. కె. సిన్హా మాట్లాడారు. సబ్ కలెక్టరు శ్రీ ప్రియదర్శిదాస్ తదితర అధికారులు, ఆసక్తికరులు పాల్గొంది పాల్గొన్నారు. సభకు క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

సరసాపురం

పాలలో కల్తీ చేసిన నేరానికి బి. అదినారాయణకు అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ సి.పి. సురేష్‌కుమార్ ఇటీవల అయిదువందల రూపాయలజరిమానా విధించారు. జరిమానాను చెల్లించనిపక్షంలో ఆరు నెలలు జైలుశిక్షను విధించారు. స్థానిక మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జయంతి సూర్యనారాయణ ఈ కేసును దాఖలుచేశారు.

భట్టిప్రోలు

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా ఇసుకపల్లి, రేపల్లె, పేటేరు, కోనేటిపురం, భట్టిప్రోలు, అద్దేపల్లి, కసగాని, అయిలవరం, రాజోలు, చెరుకుపల్లి గ్రామాలలోని చేనేత కార్మికులు ఇటీవల సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేదప్రజల కోసం ప్రవేశపెట్టిన 20 సూత్రాలలో చేనేత పరిశ్రమను కూడా చేర్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ తీర్మానించారు.

విజయనగరంవద్ద పెదతాడివాడ గ్రామం అభివృద్ధికై జేసీస్ తలపెట్టిన పథకానికి ప్రారంభోత్సవం చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి

కడపలో త్వరలో ఎల్.ఐ.సి. డివిజనల్ ఆఫీసు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబరు 15— రాయలసీమ ప్రాంతంలో జీవితభీమా వ్యాపారం నిరుటికన్న ఈ ఏడాది చాల ప్రోత్సాహకరంగా కొనసాగిందని ఎల్. ఐ. సి. మద్రాసు జోనల్ మేనేజరు శ్రీ బి. రాము మొన్న ఇక్కడ చెప్పారు. ఈ ప్రాంతంలో పెద్దఎత్తున సాగిన ఈ వ్యాపారం దృష్ట్యా కడపలో ఎల్.ఐ.సి. డివిజనల్ కార్యాలయాన్ని ఏర్పాటుచేయడం సముచితమైన చర్యకాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఎల్. ఐ. సి. అధికారులు వచ్చే వారంలో కడపలోని ఎల్.ఐ.సి. బ్రాంచికి 2 లక్షల రూపాయల అంచనా ఖర్చులో స్వంతభవనాన్ని నిర్మించే కార్యక్రమాన్ని చేపడతానన్నారు.

కడపలో ఏర్పాటయ్యే జీవితభీమాసంస్థ డివిజనల్ కార్యాలయానికి 70—80 లక్షల రూపాయల అంచనా ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన వద్దతిలో భవనం నిర్మించడం జరుగుతుందని దీనితోపాటు డివిజనల్ ఆఫీసులో పనిచేసే ఉద్యోగులకు ఇళ్ళ కాలనీ కూడా ఏర్పాటు అవుతుందని ఎల్. ఐ. సి. మద్రాసు జోనల్ మేనేజరు శ్రీ బి. రాము తెలియచేస్తూ వీటి నిర్మాణం రెండేళ్ళలో పూర్తి అవుతాయని అన్నారు.

రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన జీవితభీమా వ్యాపారం లాభాదేవీలను చూడడానికి ఇక్కడ ఏర్పాటయ్యే డివిజనల్ కార్యాలయంలో నియమించబడ్డ ఉద్యోగుల గురించి ఆయన ప్రస్తావించారు.

శ్రీ బి. రాము రాయలసీమప్రాంతానికి చెందిన ఎల్. ఐ. సి. ఉద్యోగులతో గంటసేపు సుదీర్ఘ చర్చలు జరిపారు.

శ్రీ బి. రాము మొన్న మద్రాసునుంచి ఇక్కడికి రాగా అయనకు స్వాగతం ఇచ్చినవారిలో అసిస్టెంట్ డివిజనల్ మేనేజరు మీర్ ఇనయత్ హుసేన్, కడప ఎల్. ఐ. సి. బ్రాంచి మేనేజరు, తదితర ఉద్యోగులు వున్నారు.

నరసరావుపేటలో గురుపూజోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, సెప్టెంబరు 15—గుంటూరు జిల్లా నరసరావుపేట ప్రయివేటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ. ఎల్. ఎల్. వి. గరల్స్ అప్పర్ ప్రయివేటు స్కూల్ ఆవరణంలో జరిగిన సభలో ఇటీవల సర్వీసునుంచి రిటైరైన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు 20 మందిని సన్మానించారు.

సభకు లయన్స్ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఉటుకూరి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. ఎస్.ఎస్.ఎస్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. రమణయ్య వక్తలను పరిచయం చేశారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు, కమిషనరు శ్రీ సి. శివశంకర సభను ప్రారంభించారు.

ఎస్. కె. ఆర్. వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. రావు. కె. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ లోటలూర వెంకటేశ్వరరావు, హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు శ్రీ సీహెచ్. బంగారేశ్వర శర్మ, శ్రీమతి టి. ఆర్. రాజేశ్వరమ్మ, శ్రీమతి జి. ప్రభావతి, శ్రీ ఎం. వి. రామారావార్యులు ప్రసంగించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి శారద ప్రతిజ్ఞ చేయించారు.

స్థానిక యూత్‌రన్ స్కూల్‌లో జరిగిన సభకు గుంటూరు బి.ఇడి, కాలేజి ప్రిన్సిపాల్ బెన్ని అధ్యక్షత వహించారు. విద్యార్థులు గురుపూజోత్సవం జరిపారు.

డాక్టరు బి. పూర్ణచంద్రరావు రిటైర్డు టీచర్లకు ఉపాధ్యాయ సంఘం తరఫున సన్మానించారు. సభాధ్యక్షులు శ్రీ వి. వి. నారాయణ ఉపాధ్యాయులకు పెన్నులను బహూకరించారు. సన్మానితుల తరఫున శ్రీ వి. వి. చంద్రమౌళి తమ కృతజ్ఞతలను తెలిపారు. శ్రీ పి. వి. ఆర్. ఎం. ఎస్. శాస్త్రి అభివందనలతో సభ విజయవంతంగా ముగిసినది.

ఇటీవల ఖమ్మం జిల్లా ఇల్లెందు హోటళ్ళ యజమానుల సంఘానికి శ్రీ టి. కృష్ణను అధ్యక్షులుగా, మహమ్మద్ ఖాజీ ఉపాధ్యక్షులుగా, సయద్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శిగా, పి. మణి కోశాధికారిగా, సర్వశ్రీ సీహెచ్. సంగయ్య, పి. జి. కురూప్, బత్తా మల్లయ్య కార్యవర్గం సభ్యులుగా ఎన్నికయారు.

కరీంనగర్‌లో సాహిత్య సమ్మేళనం

కరీంనగర్, సెప్టెంబరు 15— స్థానిక సారస్వత జ్యోతి మిత్రమండలి అధ్వర్యాన ఇటీవల ఇక్కడ టౌన్‌హాలులో జరిగిన 14వ వార్షిక సాహిత్య సమ్మేళనాన్ని రాష్ట్ర వ్యవసాయ, రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి శ్రీ జె. గౌతమరావు అధ్యక్షతవహించారు.

సాయంత్రం కొనసాగిన సాహిత్య సమ్మేళనం కార్యక్రమంలో, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ వెలిసం కేశవరావు రచించిన "మిత్రనీతి" గ్రంథాన్ని ఆవిష్కరించారు. గ్రంథకర్త శ్రీ కేశవరావు తన గ్రంథాన్ని మంత్రి శ్రీ చొక్కారావుకు కృతి ఇచ్చారు. అందుకు రాష్ట్ర మంత్రి శ్రీ చొక్కారావు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ వి. కేశవరావు మాట్లాడుతూ మంత్రి శ్రీ చొక్కారావును అర్జునునిగా అభివర్ణించారు.

డాక్టర్ డి. వెంకటావధాని మిత్రనీతి గ్రంథాన్ని సమీక్షించారు.

కరీంనగర్‌జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. వెంకట్రామారావు, 'అశోక ధర్మచక్ర' 'భగవదనుయాయి' అను రెండు పుస్తకాలను ఆవిష్కరించారు.

ఈ రెండు పుస్తకాల గ్రంథకర్త శ్రీ ఎస్. వెంకట్రాది వాటిని శ్రీ వెంగళ హనుమయ్యకు అంకితం ఇచ్చారు.

కొనసభ్యుడు శ్రీ బె. దామోదరరావు కూడా మాట్లాడారు.

తొలుత శ్రీ దామోదరరావు సరస్వతీ వందనాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ సమితి అధ్యక్షుడు శ్రీ వి. పాపయ్య స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ ఎం. వి. నరసింహారెడ్డి అతిథులను పరిచయం చేశారు. శ్రీ వి. వెంకట్రామారావు జిల్లాలోని సాహిత్యోద్యమం గురించి వివరించారు. శ్రీ రాజేశ్వరరావు భగవతార్ తెలుగుతల్లి పాటలు పాడారు. శ్రీ ఎం. వి. నరసింహారెడ్డి వందనసమర్పణ చేశారు.

రాత్రి కవిసమ్మేళనం కొనసాగింది.

లోటపల్లిలో యూత్‌క్లబ్ భవనానికి శంకుస్థాపన

కరీంనగర్‌జిల్లా లోటపల్లి గ్రామంలో మార్గదర్శి యూత్‌క్లబ్ భవనానికి రాష్ట్ర మంత్రి శ్రీ జె. చొక్కారావు ఇటీవల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ సమితి అధ్యక్షుడు శ్రీ వి. పాపయ్య అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రసంగించారు.

తొలుత శ్రీ వి. వెంకట్రామారావు పరిచయవాక్యాలు పలుకుతూ మంత్రి శ్రీ చొక్కారావును సర్దార్ చొక్కారావుగా పేర్కొన్నారు. శ్రీ వి. గోపాలకృష్ణరావు స్వాగత సన్మాన పత్రం సమర్పించారు. సభలో శ్రీ భగవాన్‌రావు కూడా మాట్లాడారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సభలో శ్రీ డి. వై. సంపత్కుమార్, శ్రీ కె. తారారావు చెరి 1116 రూపాయల విరాళం ప్రకటించారు.

డాక్టర్ రాణారావు చిత్రాన్ని ఆవిష్కరించిన సుప్రసిద్ధ సినీనటుడు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి డాక్టరు రాణారావు కళాసేవలను ప్రస్తుతించారు.

నిడదవోలు రాష్ట్ర కళాసమితి వ్యవస్థాపకులు శ్రీ జవ్వాది రామారావు, డాక్టరు బి. ప్రభాకరరావు, శ్రీ ఎం. అప్పారావు, మరి పెక్కుమంది ప్రముఖులు సభలో ఉపన్యసించారు.

కరీంనగర్ జిల్లాలో పేపర్ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర అనుమతి

హైదరాబాదు, సెప్టెంబరు 15—సంవత్సరానికి తొమ్మిది వేల టన్నుల క్రాఫ్ట్ పేపర్, ముద్రణకు పనికివచ్చే కాగితం, పందిపాటి కాగితాలు ఉత్పత్తి చేయగల కార్మాగారాన్ని కరీంనగర్‌జిల్లా పెద్దపల్లిలో నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజింగ్ కార్పొరేషన్ అనుమతి ఇచ్చింది.

ఈ ఫ్యాక్టరీవల్ల 180 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని మొన్న ఇక్కడ వెలువడిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

విద్యా సంస్థలలో అరాచక విద్యార్థుల తొలగింపు

నిజామాబాద్ సదస్సులో మంత్రి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబర్ 15—ఉపాధ్యాయులు తమ గురుతరమైన బాధ్యతలను గ్రహించి, విద్యనభ్యసించే యువకులను తీర్చిదిద్దవలెనని, లేకుంటే సమాజం అట్టి ఉపాధ్యాయులను మన్నించదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు మొన్న స్థానిక జూనియరు కాలేజీలో జరిగిన "అకడమిక్ ప్రోగ్రాం" సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

నామమాత్రం చదువులకోసం కాలేజీలలో, స్కూళ్ళలో చేరిన విద్యార్థులను, విద్యాభ్యాసం చేయకుండా తల్లిదండ్రుల డబ్బును తగవేసేవారిని, విద్యా సంస్థలకు లేనిపోని అప్రతిష్ట తెచ్చిపెడుతూ, లోటి విద్యార్థులను కూడా దురలవాట్లకు లోనుచేస్తున్న విద్యార్థులను విద్యాసంస్థల నుంచి తీసివేయడం జరుగుతుందని విద్యామంత్రి హెచ్చరించారు.

నిజామాబాద్ జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. ఆర్. రాజరెడి సదస్సుకు అధ్యక్షతవహిస్తూ టీచర్ల ట్రాన్స్‌ఫర్ల నిషేధపు ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించుకోవలెనని, జిల్లాలో అధిక సంఖ్యలో వున్న ఉపాధ్యాయులందరికి శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేయవలెనని కోరారు.

సదస్సులో జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాప్ కరణ్, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి, ఎస్. సి. ఇ. ఆర్. టి. డైరెక్టరు శ్రీ గోపీనాథ్‌రావు ఉపన్యసించారు.

తొలుత పరిషత్తు డిప్యూటీ సెక్రటరీ శ్రీ వి. నాగేశ్వర శర్మ స్వాగతం పలికారు. చివరిలో స్కూల్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణం చేశారు.

హత్యానేరంలో ఐదుగురికి యావజ్జీవ శిక్ష

నిజామాబాద్, సెప్టెంబరు 15—బిన్వాడ తాలూకా దారంగ్ ఏడి గ్రామంలో కడచిన జనవరి మూడవతేదీన నాంచారం నారాయణ హత్య సందర్భంగా అరెస్టు చేసినఎనమండుగురు నిందితులలో అయిదుగురికి యావజ్జీవ కఠిన జైలుశిక్షను విధిస్తూ మొన్న జిల్లా సెషన్సుజడ్జి తీర్పు చెప్పారు.

నిందితులు బెల్లంకొండ విఠల్, వీరప్ప, జంగం మల్లయ్య, భూమప్ప, చెలకొండ గంగారాం, కోమటి గంగారాం, లాలయ్య, బసంతరావు పాత కక్షలో తమ విరోధి అయిన నాంచారం నారాయణను నడిరోడ్డుమీద పట్టగలు హత్యచేసి మృతుని దేహాన్ని పొంలోని గడ్డివామిలో పారవేసి కాల్చివేశారని నేరారోపణ.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. రామస్వామి, బోధన్ డి. వై. ఎస్. పి. శ్రీ డి. జగన్నాథరావు పర్యవేక్షణలో బోధన్ ఇన్‌చార్జి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. భద్రారెడ్డి దర్యాప్తు చేశారు.

కల్లు, సారా దుకాణాలద్వారా ప్రభుత్వాదాయం పెరుగుదల

నిజామాబాద్, సెప్టెంబరు 15-ఇక్కడ ఇటీవల జరిగిన వార్షిక ఆబ్కారీ పాట లలో సారాయిద్వారా ఆదాయం గత ఏడాదికంటె రెండింతలు పెరిగినది.

ఈ ఏడాది సారాయిపాటమీద ప్రభుత్వానికి రు. 30,95,151 లు ఆదాయం రాగా అది గత ఏడు 18,60,929 లు మాత్రమే వున్నది.

జిల్లాలో ప్రస్తుతానికి 604 కల్లు దుకాణాల సొసైటీలు రిజిస్టరయాయి. ఇటీవలే ప్రభుత్వం ఈ జిల్లాకు 180 కొత్త కల్లు దుకాణాల సొసైటీలను మంజూరు చేసినది.

కల్లు దుకాణాల పాటలలో కూడా ప్రభుత్వం ఆదాయం బాగా పెరిగినది. వేలంపాడిన 139 కల్లు దుకాణాలమీద గత ఏడాదికంటే రు. 21,48,000 లు అదనపు ఆదాయం వచ్చినది.

2.6 వేల విలువగల ఆహారధాన్యాల దోపిడీ

కర్నూలు జిల్లాలో

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, సెప్టెంబరు 15—

బంగారం స్టాండర్డ్	541-00
వెండి (.996)	1243-00
(.916)	1234-00

మద్రాసు, సెప్టెంబరు 15—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	557-00
వెండి కిలో	1230-00
పది గ్రాములు	12-90

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	283-00
మూడవరకం	262-00

ధాన్యం

విజయవాడ, సెప్టెంబరు 15—

మసూరి	124-00
అక్కన్న	108-00
బియ్యం మసూరి	215-00
అక్కన్న	175-00

బందరు, సెప్టెంబరు 15—

మసూరి ధాన్యం	120-00
అక్కన్న ధాన్యం	105-00

అపరాలు

మినుములు క్వింటాల్	250-00
పెసగలు	205-00
పెసలు	162-00
కందులు	160-00
ధనియాలు	350-00

నూనెలు

వేరుసెనగ నూనె	756-00

ఇంటర్ రైల్వే క్రికెట్ పోటీలు

ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో దక్షిణ మధ్య రైల్వే గెలుపు

హైదరాబాద్, సెప్టెంబరు 15— సికింద్రాబాద్ రైల్వే గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఇంటర్ రైల్వే క్రికెట్ పోటీలలో దక్షిణమధ్య రైల్వే నిన్న సి.ఎల్.తట్టు. జట్టును ఇన్నింగ్స్, 56 పరుగుల తేడాతో ఓడించారు.

సెప్టెంబర్ 18వ తేదీన ప్రారంభం కానున్న మూడు రోజుల క్వార్టర్ ఫైనల్స్‌లో దక్షిణ మధ్య రైల్వే తూర్పు రైల్వేలో పోటీచేస్తుంది.

నార్వే జట్టుపై పోలెండ్ విజయం

బ్రూన్, సెప్టెంబరు 15— దేవిస్ కప్ యూరోపియన్ "బి" గ్రూప్ పోటీలో నిన్న పోలెండ్ జట్టు నార్వే జట్టును 5-0 తేడాతో ఓడించింది.

రెండు సింగిల్స్ ఫైనల్ పోటీలో పోలెండ్‌కు చెందిన పోజెషిప్ విదాక్ నిన్న ఎరిక్ ఉరెబెర్‌ను 6-1, 6-2, 6-0 తేడాతోను, హాగెన్‌ను బోనెక్ నీడ్జిఖిక్కి ఓడించారు.

డేవిస్ కెన్నిన్ పోటీలు

ఢిల్లీ, సెప్టెంబరు 15— సెంట్రల్ ఇండియా రీజనల్ డేవిస్ కెన్నిన్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్స్ పోటీలో రమేష్‌బాబు (కర్ణాటక)ను పంకజ్ బుటాలియా (ఢిల్లీ). చంద్రశేఖర్ (తమిళనాడు)ను సురేష్‌పలక్కి (మహారాష్ట్ర) ఓడించారు.

దారికల సింగిల్స్‌లో మనీషా సేను షెహనాజ్‌కోలబ్‌వాలా, సునితామెహ్రాను వ్యోమాషాలు ఓడించారు.

ఇంటర్ రైల్వే ఫుట్‌బాల్ పోటీలు

ధన్‌బాద్, సెప్టెంబర్ 15— ఇంటర్ రైల్వే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఆఖరి సెమీ—ఫైనల్స్‌లో నిన్న తూర్పురైల్వే అన్నేడ్ రైల్వేను ఒకే ఒక గోల్‌తో ఓడించింది.

బిల్లియర్డ్స్ పోటీలలో భారతీయుని విజయం

ఆక్లండ్, సెప్టెంబర్ 15—ప్రపంచం అమెచ్యూర్ బిల్లియర్డ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత దేశానికి చెందిన మిచెల్ ఫెరీరా ఆస్ట్రేలియా ఛాంపియన్ డప్ లాంగ్‌ను 1998—990 పాయింట్లతో ఓడించాడు.

రాష్ట్రస్థాయిలో క్రీడల పోటీలు

గత ఒకటవ తేదీన కరీంనగర్‌లో జరిగిన జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలో వచ్చేనెల 24వ తేదీనుంచి 26వ తేదీ వరకు జగిత్యాలలో రాష్ట్రస్థాయిలో బాస్కెట్‌బాల్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించడానికి నిశ్చయించారు.

ఈ నెల 11వ తేదీనుంచి 14వ తేదీ వరకు జగిత్యాలలో కరీంనగర్ జిల్లా క్రీడోత్సవాలు జరపడానికి సమావేశ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

లఘు పరిశ్రమలకు 'మినీ' బుణాలు

చిత్తూరుజిల్లా స్వయం ఉపాధి కల్పన సంఘం అధ్యక్షుని హర్షం

చిత్తూరు, సెప్టెంబరు 15— ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ గ్రామీణ ప్రాంతాలలో చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు అయిదునుంచి 15 వేల రూపాయలవరకు ఇస్తున్నట్లు చేసిన ప్రకటన పట్ల చిత్తూరుజిల్లా స్వయం ఉపాధికల్పన సంఘ అధ్యక్షుడు శ్రీ ఎల్ శ్రీహరి తమ హర్షం వెలిబుచ్చారు.

విద్యావంతులైన నిరుద్యోగులకు, గ్రామీణ ప్రాంతాలలో అంగళ్లుగాని లేక చిన్న చిన్న వ్యాపారాలుగాని ప్రారంభించేవారికి కూడా ఆ బుణాలు అప్పులు మంజూరు చేయాలని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులను ఆయన కోరారు.

ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్

ఆంధ్ర జట్టు ఎన్నిక

తిరుపతి, సెప్టెంబరు 15— ఈ నెల 21, 22, 23 తేదీలలో ఇక్కడ జరిగే ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్ పోటీలలో కేరళపై ఆడడానికి ఆంధ్రజట్టులో ఈ క్రింది వారిని ఎన్నిక చేశారు.

శ్రీ దాస్ బాబు (కెప్టెన్). కె. ఎస్. భాస్కర్, రామమూర్తి (వైస్ కెప్టెన్) జి. జె జె. రాజు, కె. ఎస్. నాగేష్, కె. ఎస్. వరణ్ (వికెట్ కీపర్) దేశ్ వాహిం, పాముండేశ్వరీనాథ్, శ్రీ కాంత్. ఎస్. యు. ఖాన్.

సి. ధాజేంద్ర ప్రసాద్, ఎమ్. లక్ష్మీ కాంత్, ఎస్. వి. బదరీ నారాయణ్, ఆనకిరామ్, ఆర్. రామకృష్ణ, ఎమ్. రమేష్, దీనబంధు, జి. విజయకుమార్ రవీంద్ర.

క్రీడాకారుల ఎన్నిక పోటీలో మొత్తం 31 మంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెట్ సంఘం నూతన కార్యవర్గం

హైదరాబాదు, సెప్టెంబరు 15— ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెట్ సంఘం అధ్యక్షురాలిగా కాంగ్రెసు శాసనసభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి మొన్న ఇక్కడ ఎన్నికయ్యారు.

కొత్త కార్యవర్గంలో 18 మందికి గాను 12 మంది పురుషులుకాగా ఆరుగురు మాత్రమే మహిళలు.

ఉపాధ్యక్షులు: రజా అలీఖాన్ శ్రీమతి మేజర్ అప్పర్ అహ్మద్, శ్రీమతి ఎన్. గోదేర్, గౌరవ కార్యదర్శి శ్రీ నరేందర్ చోప్రా, సహాయకార్యదర్శులు: మహ్మద్ ఫైజుద్దీన్, మిస్ శెట్టేస్ కె. డి. ప్రభు, కోశాధికారి: మిస్ జ్యోతిదోషి.

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ఆంధ్ర శాఖ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 15— 1971వ సంవత్సరంనుంచి తాత్కాలిక ప్రాతిపదికపై నియమించిన అసిస్టెంట్ లెక్చరర్లు, ట్యూటర్లు డిమాన్‌స్ట్రేటర్ల ఉద్యోగాలను క్రమబద్ధం చేయాలని కోరుతూ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ఆంధ్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బారావు విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

హుజూరునగరులో ముగురు నేరస్తులకు జైలు

కోదాడ, సెప్టెంబరు 15— నల్లగొండ జిల్లా కోదాడ జాతీయ రహదారిపై అతివేగంగా ట్రాక్టరు నడిపి శ్రీ పేల ఉప్పులయ్య మరణానికి కారకుడైన భువనగిరి తాలూకా మూటకొండూరు నివాసి కొమిరెళ్ళ రామిరెడ్డికి హుజూరునగరు మేజిస్ట్రేటు మొన్న మూడు నెలల శిక్షను విధించారు.

కోదాడలో అరుతులాల బంగారం, స్టీల్, ఇతర పాత్రలను చోరీచేసిన మాజీ నేరస్తుడు నందిగామ తాలూకా గొల్లమూడి నివాసి ఎర్నేడి రామారావుకు హుజూరునగరు మున్సిఫ్ మేజిస్ట్రేటు మొన్న రెండు సంవత్సరాల కఠిన శిక్షను విధించారు.

సూర్యాపేట డి. ఎస్. పి. శ్రీ తిరుపతిరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదరరావు ఆధ్వర్యాన కోదాడ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కృష్ణస్వామి దర్యాప్తు చేశారు.

హెచ్చువేగంతో లారీని నడిపిన కొడ్డ నరసయ్యకు మూడు నెలల జైలుశిక్షను విధించారు.

రాష్ట్ర వేర్‌హౌస్ సంస్థకు స్వతంత్ర ప్రతిపత్తి

—మంత్రి శ్రీ మహేంద్రనాథ్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 15—రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్వతంత్రంగా వ్యవహరించడానికి అనుమతించాలని, లేని పక్షంలో దానిని కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్రమార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ నిన్న ఇక్కడ సూచించారు.

రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ సూపరువైజరీ సిబ్బంది సంఘం ద్వితీయ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్వతంత్రంగా వ్యవహరించేందుకువీలుగా కేంద్రవేర్‌హౌసింగ్ చట్టాన్ని సవరించాలని సూచిస్తూ తాను శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు లేఖ వ్రాసినట్టు చెప్పారు.

ఈ విషయంపై శ్రీ జగ్‌జీవన్‌రాంతో స్వయంగా చర్చించాలని సంకల్పించినట్టు కూడా శ్రీ మహేంద్రనాథ్ వెల్లడించారు.

పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు త్వరాత వ్యవసాయోత్పత్తుల నిల్వలను సంబంధించి రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వుంటుందని శ్రీ మహేంద్రనాథ్ అన్నారు.

రాష్ట్రంలో మార్కెటింగ్ కార్యకలాపాలు, వేర్ హౌసింగ్ వ్యవహారాల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల అయిన విచారం వ్యక్తంచేస్తూ, ఈ పరిస్థితి పరిష్కారానికి చర్యలు గైకొన్నాడు.

సమావేశంలో రాష్ట్ర వేర్‌హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎల్.సుబ్బయ్య ప్రసంగిస్తూ, వ్యవసాయోత్పత్తుల నిల్వలను పుంతధానికి రైతులను ఆకర్షించేందుకు కృషిచేయాలని కార్పొరేషన్‌కు చెందిన వివిధ గిడ్డంగుల మేనేజర్లకు విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలో సివిల్ సప్లయి కార్పొరేషన్ నెలకొల్పే ప్రతిపాదనరావడంతో, వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు కూడా మంచి భవిష్యత్ వుండగలదని ఆశించవచ్చునని అన్నారు.

కార్పొరేషన్ ఆర్థిక వనరులను పటిష్టం చేయవలసిన అవసరాన్ని ఆయన వక్కాణిస్తూ, కార్పొరేషన్ ఋణాల కోసం ఆర్థిక సహాయ సంస్థల వద్దకు వెళ్ళవలసిన అవశ్యకత పుందని శ్రీ సుబ్బయ్య అన్నారు.

తొలుత ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శేషగిరిరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

కార్పొరేషన్‌కు గత ఏడాది కేటాయించిన 5 లక్షలను ఈ ఏడాది సగానికి తగించడంవల్ల అయిన విచారం వ్యక్తపరిచారు.

శ్రీ జి. కృష్ణమూర్తిహాజ ప్రసంగించారు. సంఘం అధ్యక్షులుగా శ్రీ కృష్ణమూర్తి రెండవసారికూడా ఎన్నికయ్యారు.

ఒంగోలులో మలేరియా వ్యాధి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబర్ 15— పట్టణంలో నూటికి 80 మంది కండ్లకలక వ్యాధితో బాధపడుతున్నారు.

ఇంతకంటె హెచ్చుగా ఇక్కడి ప్రజలను శీత, మలేరియా జ్వరాలు పీడిస్తున్నాయి.

దోమకాటు విపరీతమయింది. పొడుచు రాత్రుళ్ళు వీటివల్ల జాగరణ చేయవలసి వస్తున్నది. పట్టణం వెలుపలవున్న ఆరోగ్య ప్రదేశం పట్టణంలోని మురుగు కాల్వలు దోమలకు ఆదిపట్టులుగా వున్నాయి.

పట్టణానికి ఉత్తరదిశగావున్న చెరువు దోమల ఉత్పత్తికి ప్రధానంగా తోడ్పడుతున్నది.

వీధులలో నున్నం చల్లడం, మురుగు గుంటలలో పినాయిల్ చల్లడం డి.డి.టి.ని వాడడంలో పురపాలక సంఘంవారు ఉపేక్ష వహిస్తున్నారు.

కాఫీ హోటళ్ళు, సినిమా హాల్స్‌లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా వుంటున్నది. ఇక్కడ ఈగలబాధ వర్ణనాతీతమైనది.

పట్టణవాసులు ఇటీవలే కలరానుంచి విముక్తిపొందారు. ఈశీత, మలేరియా జ్వరాలనుంచి కూడా ప్రజలను కాపాడగలరని ప్రభుత్వం, పురపాలకశాఖ సిబ్బంది వైపుకు ప్రజలు చూస్తున్నారు.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 17

విజయవాడ

మ॥ 12-05 పి. వి. జి. కృష్ణశర్మ: గాత్రం. 1-20 చిత్రతరంగిణి. 2-10 కల్పలత. సా॥ 5-30 పి. వి. జి. కృష్ణశర్మ: గాత్రం. 6-30 తెలుగునాట నాటకరంగం: పి. వి. రామశాస్త్రి ప్రసంగం. 7-15 ధాన్యరక్షణ ఉద్యమం: కె. ఎస్. మూర్తిలో సంభాషణ. 8-05 'సీతాపతి సంసారం' వీరియల్ రూపకం. రచన: పురాణం సుబ్రహ్మణ్యశర్మ. 8-15 "తెలుగునాటక కౌతువ్వ బాల్ వికాస్" శిష్టా సత్యనారాయణ హిందీ ప్రసంగం. 8-30 "హౌస్‌ఫుల్" మదురాంతకం రాజారాం కథానిక. 9-15 శ్రీ హరికోట కాంప్రెస్సు డా॥ వై. జనార్దనరావు ఆంగ్ల ప్రసంగం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-45 లలితసంగీతం: రాపలక్ష్మి రంగాచారి. 8-20 హరికథ శేషరావు: వయొలిన్. మ॥ 11-45 'ప్రకృతిలో విచిత్రాలు—అమీబా' రూపకం. రచన: సి. కామేశ్వరి. 12-05 అరియక్కుడి రామానుజ అయ్యంగార్: గాత్రం. సా॥ 6-30 రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు—విద్యావిదులైన నిరుద్యోగులకు ఉపాధి: సి. ఎస్. శాస్త్రి ప్రసంగం. 7-15 కోళ్ళ మేత. పాఠం-3 నిర్వహణ: డా॥ సి. వి. రెడ్డి. 8-30 మీరుకోరినపాటలు. 9-30 మూలీ ఎమ్మనాథరావు: గాత్రం. అకెళ్ళ మల్లికార్జునశర్మ: వయొలిన్. ఎస్.వెంకటరామన్: మృదంగం.

హైదరాబాద్—బి

సా॥ 8-35 జోత్స్నాలోలే. సేగాన్. ప్రవీసర్కార్. 9-00 హేమాంశు బిశ్వాస్: వేణువు.

యువవాణి: ఉ॥ 7-05 ఎ. శైలజ: సితార్. 7-20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. 7-50 డి. నాగభూషణరావు కవితలు. కనువిప్పు కథానిక. రచన: కె మాధురీంత సా॥ 6-25 హేమాహేమాన్ ప్రేమాహేమాన్‌తో ఆంగ్లంలో గోష్ఠి.

విశాఖపట్టణం

ఉ॥ 7-15 ఎస్. జి. కిట్టప్ప: గాత్రం. మ॥ 12-05 మధుమంజరి. సా॥ 8-00 పాటపల్లిరామకృష్ణయ్యపంతులు: గాత్రం. 8-30 రాగలహరి. 9-30 ఎస్. రమణి: వేణువు ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్. వెల్లూరు రామభద్రన్: మృదంగం.

రేడియో

ఉ॥ 7-30 చిత్రాంజలి. 7-45 టి. ఆర్. మహాలింగం: వేణువు. మ॥ 12-05 లయ విన్యాసం వి. గోపాలకృష్ణన్. 1-10 చిత్రజగత్తు. సా॥ 5-30 చిట్టిబాబు: వీణ. 8-30 శ్రోతలుకోరినపాటలు.

మద్రాస్—ఎ

ఉ॥ 6-30 ఈమని శంకరశాస్త్రి: వీణ. మ॥ 1-30 ఎస్.డి.శ్రీధరన్: వయొలిన్. 2-30 సుందరీ రామకృష్ణన్: గాత్రం. సా॥ 8-45 ఆంగ్లంలో ప్రసంగం.

మద్రాసు—బి

సా॥ 9-30 "వేదన" నాటిక. రచన: పులిపర్తి సాంబశివరావు. 10-00పాశ్చాత్య సంగీతం

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor: Nandury Ramamohana Rao.











ప్రగతి సచిత్ర వార పత్రిక తేదీ 19-9-75 & 26-9-75 సంచికలలో "దేవుడే దిగివస్తే" వెండితెర నవల రెండు భాగాలుగా ప్రచురించబడును.

ఎ పైరుకైనా
సక్రమమైన పోషణకు—సమృద్ధియైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా



మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్ర ప్రభుత్వయాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజినల్ ఆఫీస్
5-10-173 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-500 004
FCI
సుఫల
Kiron-FCI-1